రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

దైవ చింతన కలిగివుండాలి : ఎమ్మెల్యే

జిల్లెడు చౌదరిగూడ, మే 07,(ప్రభాతవార్త): సమాజంలో ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగివుండాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. ఆదివారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఫీర్జాపూర్ గ్రామంలో బోడ్రాయి ప్రతీష్టాపన కార్యక్రమానికి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామాల్లో విగ్రహ ప్రతిష్టాపనలు, బోడ్రాయిల ఏర్పాట్లు చేయడం వల్లన గ్రామాలు సుభిక్షంగ ఉంటా యని ఆయన పెర్కొన్నారు. గ్రామస్తులందరు ఐఖ్యంగా ఉండి గ్రామాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

ప్రజావ్యతిరేక విధానాలపై ఇంటింటి ప్రచారం

సిపిఐ నాయకులు గంటి సురేష్

కొడంగల్,మే7,ప్రభాతవార్త ఃి సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా కొడంగల్ తాలుకలోని వర్సా పూర్,హస్నాబాద్‌గ్రామాలలో ఇంటింటికి సిపిఐ పేరుతో ప్రజలను కలిసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై కొడంగల్ నియోజకవర్గ నాయకులు గంటి సురేష్ ప్రజలకు వివరించారు.ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేసి ఆదాని,అంబానిలకు ధారదత్తం చేస్తున్న రన్నారు.కార్మికులు, కర్షకులను వంచిజున్నరని,నిరుద్యోగ యువత దేశంలో పెరిగిపోతుందని బిజేపి పార్టీపై విమర్శలు గుప్పించారు. సిపిఐ పార్టీ కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న సిపిఐ నాయకులు

నేడు పలు గ్రామాల్లో వరి ధాన్యం
కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

శామీర్‌పేట, మే 7,ప్రభాతవార్త

మేడ్చల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల్లోని పలు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం రాష్ట్ర మంత్రి సిహెచ్ మల్లారెడ్డి విచ్చేసి ప్రారంభించనున్నట్లు డిసిఎంఎస్ వైస్‌చైర్మన్, శామీర్‌పేట వ్యవసాయదారుల సేవా సహకార కేంద్రం చైర్మన్ రామిడి మధుకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుంచి మద్దతు ధరతో వరి ధాన్యం కొనుగోలు చేయటానికి గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రారంభించటం జరుగుతుందని దీనికి మంత్రి మల్లారెడ్డి విచ్చేసి ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. ఉదయం 10.30గంటలకు కీసరలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించటం జరుగుతుందన్నారు. 11గంటలకు మూడుచింతల పల్లి మండలంలోని ఉద్దెమర్రిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. ఆ తరువాత 11.30గంటలకు ఉద్దెమర్రిలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగే ట్రస్ట్‌బోర్డు కార్యక్రమంలో మంత్రి పాల్గొననున్నట్లు వివరించారు. 12గంటలకు కేశవరం గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించనున్నారు. 12.30గంటలకు శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించనున్నారని ఆయన తెలిపారు. 12.45గంటలకు శామీర్‌పేట సొసైటీ ప్రాంగణంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి మల్లారెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ఆ తరువాత మేడ్చల్ మండలం లోని పూడురులో వరిధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతుల నుంచి చివరి గింజ వరకు వరిధాన్యం కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించినట్లు తెలిపారు. ఈ సారి శామీర్‌పేట సొసైటీ ఆధ్వర్యంలోనే శామీర్‌పేటలో, అలియాబాద్‌లో,కేశవరంలో, ఉద్దెమర్రిలో, లక్ష్మాపూర్‌లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతుల నుంచి వరిధాన్యం కొనుగోలు చేయటం జరుగుతుందని దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసినట్లు సొసైటీ చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి తెలిపారు. దీనిలో పలువురు ప్రజాప్రతినిధులు, వ్యవసాయ,రెవెన్యూ సంబంధిత అధికారులు పాల్గొననున్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న అందె మోహన్ తదితరులు

నిరుద్యోగ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

యువజన కాంగ్రెస్ రాష్ట్రష ప్రధాన కార్యదర్శి అందేమోహన్

షాద్‌నగర్, మే 7, (ప్రభాతవార్త) : ఈనెల 8న హైదరాబాద్‌లో జరిగే నిరుద్యోగ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందెమోహన్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక వి కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 8వ తేదిన కర్నాటక ఎన్నికల ప్రచారం ముగించుకొని సాయంత్రం 4గంటలకు హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించే నిరుద్యోగ నిరసన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ హాజరు కానున్నారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడానికి నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలి వెళుతున్నామని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతో మంది నిరుద్యోగులు తీవ్ర అవస్తలు పడుతున్నారని, రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అవలంభిస్తున్న విదానాల వల్ల నిరుద్యోగులు రోడ్డున పడే పరిస్థితి నెలకొందని అన్నారు. నిరుద్యోగుల బాధలు అర్థం చేసుకొకుండా తెలంగాణ ప్రభుత్వం పేపర్ లీకేజీ వ్యవహారాలతో నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడారని ఆయన ఆరోపించారు. అదేవిధంగా నియోజకవర్గం నుంచి నిరుద్యోగులు సహితం భారీ స్థాయిలో ఈ సభకు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం ఉన్న కార్యకర్తలు చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు రెండు లక్షల చొప్పున మంజూరైన చెక్కులను సహితం పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు. ఈ విలేకరుల సమావేశంలో సయ్యద్ ఖదీర్, ముబారక్ అలీఖాన్, మన్నె రవి, అందె శ్రీకాంత్, సాయి, వంశీ, గణేష్, రాథోడ్, శివ తదితరులు పాల్గొన్నారు.

మహానీయుల ఆశయాలకనుగుణంగా
సమాజ శ్రేయస్సుకు కృషిచేయాలి



ఘట్‌కేసర్‌లో అంబేద్కర్, బుద్దునికి నివాళులు అర్పిస్తున్న ఎన్ఎస్‌యుఐ అద్యక్షులు శివాజీనాయక్, పీబీఐ జిల్లా కన్వీనర్ అరుణ్‌కుమార్

ఘట్‌కేసర్, మే 7, ప్రభాతవార్త: ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాలను ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 108వ వారం నిత్యపూలమాల కార్యక్రమం నిర్వహించారు. పీబీఐ మేడ్చల్ జిల్లా కన్వీనర్ ఎం. అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్య క్రమంలో మండల ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు నానావత్ శివాజీనాయక్ విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. దేశప్రజలు సుఖశాంతులతో ఉన్నారంటే బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగతోనే అని ఆయన కొనియాడారు. ప్రతివారం రాజ్యాంగపీఠికపై ప్రమాణం చేయించడం భారత రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజలలోకి తీసుకువెళ్లడమే అని పేర్కొన్నారు. మే 5న 2,585వ బుద్ధి పూర్ణిమ సందర్భంగా బుద్దుని చిత్రపటానికి పూలమాళ వేసి పూజించారు. బుద్దుడు జన్మించిన, జ్ఞానోధయం పొందిన, మహాపరినిర్వాణం చెందిన రోజు బుద్ధపూర్ణిమ కావడం ప్రపంచ చరిత్రలోనే జరుగలేదన్నారు. అరుణ్‌కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ 1956 అక్టోబర్ 14న నాగ్పూర్‌లోని దీక్షభూమిలో 4 లక్షల మంది తన అనుచరులతో బహిరంగంగా బౌద్దమతంలోకి మారారని పేర్కొన్నారు. గౌతమబుద్దుని బోధనలు ఆచరణీయమని, దేశంలో సబ్బుండ వర్గాలకు బుద్దుడు, జ్యోతిరావుపూలే, అంబేద్కర్, మాన్యవర్ కాన్షీరాం ఆలోచనా విధానంతోనే విముక్తి లభించిందని పేర్కొన్నారు. మనస్సును పెంపొందించుకోవడం మానవ ఉనికి యొక్క అంతిమ లక్ష్యం అని అంబేద్కర్ మాటలను సచిన్ సూక్తిగా చెప్పారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మేకల దాను, నాయకులు నర్సింగ్‌రావు, అంజయ్య, గణేశ్‌గౌడ్, ఆనంద్, అనిల్‌నాయక్, సంతోష్‌నాయక్, జ్ఞానేంద్రనాయక్, ఉదయ్, యాకుబ్‌నాయక్, మల్లికార్జున్‌నాయక్, అభిషేక్‌గౌడ్, వినోద్‌నాయక్, వినోద్‌కుమార్, షణ్ముఖసాయి, జగదీష్, వినోద్, దుర్గప్రసాద్, నందకుమార్, దీక్షిత్, నదీమ్, చంద్రశేఖర్, మహేశ్‌కుమార్, అర్జున్, పవన్, విష్ణువర్దన్, వెంకటేశ్వరరావు, నర్సింహ్మ, సంతోష్, అఖిల్‌కుమార్, సాయిచరణ్, అఖిల్, కృష్ణంరాజు పాల్గొన్నారు.

నేడు శామీర్‌పేటలోని ఐటిఐలో జాబ్ మేళా

శామీర్‌పేట, మే 7, ప్రభాతవార్త శామీర్‌పేటలోని పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటిఐ)లో సోమవారం జరిగే అప్రెంటీస్‌మేళాను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆ ఐటిఐ ప్రిన్సిపల్ లలిత కోరారు. ఐటిఐలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు 8న ఉదయం 9.30గంటలకు శామీర్‌పేట ఐటిఐ కళాశాలలో ప్రధానమంత్రి జాతీయ అప్రెంటీస్ షిప్ మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాకు విచ్చేసే అభ్యర్థులు అప్రెంటీస్‌షిప్.ఇండియా.ఓఆర్‌జి.ఇన్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుందని ప్రిన్సిపల్ లలిత పేర్కొన్నారు.

సీఎం సహాయ నిధి పేదలకు వరం : ఎమ్మెల్యే

షాద్‌నగర్, మే 7, (ప్రభాతవార్త) : ముఖ్యమంత్రి సహాయ నిధితో ఎంతో మందికి లబ్ధి చేకూరుతుందని, వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు ఈ సహాయ నిధి అం డగా నిలుస్తుందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన లింగమ్మ అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆదివారం కేశంపేట మండల పరిధిలోని ఏక్లాస్‌ఖాన్‌పేట గ్రామంలోని తన నివాసంలో లిం గమ్మ కుటుంబ సభ్యులకు సీఎం సహాయ నిధి ద్వార మంజూరైన రూ.1లక్ష 50వేల చెక్కును అయ్యవారిపల్లి గ్రామ సర్పంచి లక్ష్మీరమేష్, తదితర గ్రామ పెద్దలతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లాడుతూ... వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు అండగా నిలవాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ సీఎం సహాయ నిధిని ఏర్పాటు చేయడం జరిగిందని, తద్వారా ఎంతో మంది నిరుపేదలు మెరుగైన వైద్యం చేయించుకంటున్నారని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో సీఎం సహాయ నిధికి ధరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా కృషి చేస్తున్నామని ఆయన వివరించారు. వైద్యం చేయించుకోలేని ని రుపేదలు తమ దృష్టికి సమస్యలను తీసుకొస్తే వారికి సీఎం సహాయ నిధి అందేలా తమ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తారని ఆయన వివరించారు. అనంతరం సీఎం సహాయ నిధి పొందిన లింగమ్మ కుటుంబ సభ్యులు సీఎం కేసీఆర్‌కు, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు ప్రత్యే క ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రమేష్, జి.మోహన్‌రెడ్డి, కార్మిక నాయకుడు కృష్ణాజీ, గ్రామస్థులు మల్లేష్, రవీందర్, శివ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేదింట వివాహానికి ఆర్థిక సహాయం

షాద్‌నగర్, మే 7, (ప్రభాతవార్త) : వీరన్నపల్లి గ్రామానికి చెందిన వడ్డే రాజమ్మ, వడ్డె జంగయ్య ల కుమార్తె జయలక్ష్మీ వివాహనానికి తమ వంతు సహాయంగా ఆది వారం లయన్స్ క్లబ్ ఆఫ్ షాద్‌నగర్ స్టార్స్ వారి ఆధ్వర్యంలో ఒక క్వింటాలు బియ్యం బస్తాలను అందించారు. దాత మంచిరేవుల లయన్స్ క్లబ్ డిస్టిక్ ఛైర్మన్ సా యికృష్ణ ఆర్థిక సహాయంతో బియ్యం బస్తాలను అందజేయడం జరిగిందని లయన్స్ క్లబ్ ఆఫ్ షాద్‌నగర్ స్టార్స్ వారు వివరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఎన్.వెంకట్‌రెడ్డి, డిస్టిక్ ఛైర్మన్ నారాయణ, మేడిగ పెంటయ్య, బి.పాండయ్యగౌడ్, మల్చలం మురళీ, మంచిరేవుల ఆశోక్, ఎల్కుర్తి శ్రీనివాస్, ఎం.వి.రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

రుణాలు చెల్లించలేదని రైతుల ట్రాక్టర్లు,టీవిలు ,బైకులు జప్తు

ధారుర్ మే7,ప్రభాతవార్త : ధారుర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో రుణాలు తీసుకున్నటువంటి రైతులు చెల్లించలేదని వారి ఇండ్లలోకి వెళ్లి సామాగ్రి తీసుకువెళ్లడంతో రైతులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు.శనివారం ధారుర్ మండల పరిధిలోని గురుదొడ్ల,అంపల్లి ,నాసంపల్లి గ్రామాల్లో పిఏసిఎస్ అధికారులు రైతుల ఇంట్లో నుండి టీవిలు,ట్రాక్టర్లు,బైకులు సీజ్ చేసి పిఏసిఎస్ కార్యాలయానికి తరలించారు.పిఏసిఎస్ అధికారుల తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అధికారులు స్పందించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

పేదల పాలిట కల్పవృక్షం బిజెపి : కిరణ్‌కుమార్

కుల్కచర్ల; మే 07; ప్రభాతవార్త; నిరుపేదలను ఆదుకునేది కేవలం బిజేపి ప్రభు త్వమేనని కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిరణ్‌కుమార్ భూనేటి అన్నారు. ఆదివారం వికారాబాద్ జి ల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో మండల పార్టి అధ్యక్షుడు గాదె మహిపాల్ ఆధ్వర్యంలో అనారోగ్యంతో భాదపడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ కుల్కచర్ల మండల కేంద్రానికి చెందిన వార్వాల అంజి గత కొంత కాలంగా బ్లడ్ క్యాన్సర్‌తో భాదపడు తూ ఇబ్బందులకు గురవుతున్న విషయం తెలుసుకుని 5000 రూపాయలు ఆర్థిక సహయం అందజేస్తూ అతని కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. సహ యం అనేది పల్లిసిటికి దూరంగా ఉండాలని చాలా మంది తమ తమ స్వప్రయోజ నాలకోసం ఆరాటపడుతున్నారని నిజమైన నిరుపేదలకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో బిజేపి అదికారంలోకి వస్తుందని రైఉల కు,పేదలకు మంచిరోజులు వస్తాయని అన్నారు.అనంతరం మండల కేంద్రం లోని వివిద శుభకార్యాలలో ఆయన పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో మాజి ఎంపి టిసి వార్వాల అంజిలయ్య,దళిత మోర్చా జిల్లా ప్రదాన కార్యదర్శి సంఘెం శ్రీని వాస్, కిసాన్ మోర్చా జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఏదుల సంతోష్‌గౌడ్,వార్డు సబ్యుడు కాటన్‌పల్లి మహిపాల్,సోషల్ మీడియా కన్వీనర్ బైరం నరేష్‌గౌడ్,మాజి వార్డు మెంబర్ వార్వాల వెంకటయ్య,జిల్లా కార్యవర్గ సబ్యుడు దోమ రమేష్,మండల కార్యదర్శి పంతుల శివసంతోష్,గుడాల రమేష్,వార్వాల యాదయ్య ,లాలు,గుడాల సూరి,గాదె మణికంఠ,బండి నర్సిములు,ముదిరాజ్ సంఘం సోషల్ మోడియా కన్వీనర్లు మడిగెకాడి భగత్‌కుమార్, పగిడాల నర్సిములు,చాపల సీత,బోగం కృష్ణ,రవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీబాలాజీ వేంకటేశ్వరస్వామి రథోత్సవం

ఘట్‌కేసర్, మే 7, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లో ఆదివారం శ్రీబాలాజీ వెంకటేశ్వరస్వామి రథోత్సవం ఘనంగా జరిగింది. ఆలయంలో తగ నాలుగు రోజులుగా బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా ఉదయం ప్రత్యే కంగా వివిధ రకాల పూలతో అలంకరించిన రథంపై ఉత్సవమూర్తులను ఊరేగించారు. దేవస్థాన ఆవరణలో ఆలయ ఉత్సవ కమిటీ అధ్య క్షులు ఉదారి వేణుగోపాల్, ఎంపిటిసి నిరుడి రామారావు, ఆలయ ఈఓ ఎల్. భాగ్యలక్ష్మి, వార్డుసభ్యులు ప్రత్యేక పూజలు చేసి కొబ్బరికా యలు కొట్టి రథోత్సవాన్ని ప్రారంభించారు. డప్పుశబ్దాలు కళాకారుల నృత్యాలు, భక్తుల గోవిందనామస్మరణ మధ్య స్వామి రథం సాగాది. సాయంత్రం స్వామికి శేషవాహన సేవ నిర్వహించారు. వెంకటాపూర్ గ్రామంలోని ప్రధాన రోడ్డు మీదుగా తేనుగూడెం వరకు వెళ్లి తిరిగి ఆలయానికి రథం చేరుకుంది. సోమవారం ఆలయంలో చక్రతీర్థం, సాముహిక శ్రీసత్యనారాయణస్వామి వ్రతం నిర్వహించనున్నారు.ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేశం బాల్‌రాజ్‌గౌడ్, వార్డుసభ్యులు హరీష్, కృష్ణ, జంగయ్య, సొసైటీ మాజీ డైరక్టర్ మహంకాళీ, నాయకులు నిరుడి శ్రీనివాస్, బుర్ర వెంకటేశ్, నిరుడి లింగం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామదేవతలకు మల్లారెడ్డి, సుధీర్‌రెడ్డి పూజలు

ఘట్‌కేసర్, మే 7, ప్రభతవార్త: ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లో ఆదివారం గ్రామదేవతలను రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డిలు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో బొడ్రాయి పండుగ సంద ర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకుల విజ్ఞప్తి మేరకు వారు వచ్చి చెరువుకట్టపై ఉన్న కట్ట మైసమ్మతల్లిని దర్శించుకోగా నాయకులుశాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి పండుగ

ఘట్‌కేసర్, మే 7, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం ఎదులాబా ద్‌లో ఆదివారం బొడ్రాయి పండుగను ప్రజలు ఘనంగా జరువుకు న్నారు. గ్రామదేవతలకు భక్తి, శ్రద్దలతో పెద్ద పండుగను జరిపారు. లక్ష్మినారాయణచెరువు కట్టపై వెలిసిన కట్టమైసమ్మ తల్లికి బోనాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి నైవేద్యం సమర్పించారు. అమ్మవారికి మేకలు, కోళ్లు బలి ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. బొడ్రాయి పం డుగ సందర్భంగా గ్రామదేవతల ఆలయాలను, చెరువుకట్టపై విద్యు త్‌దీ పాలతో అలంకరించారు. పలువురు ప్రజా ప్రతనిధులు, నాయకులు, భక్తులు బొడ్రాయి పండుగలో పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం

తలకొండల్లి మే7,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లికి చెందిన నిరుపేదలైన ఏదుల జంగయ్య,కొల చంద్రు డు,ఆలూరి సత్యనారాయణ,వజ్రం వారి ఇంటి నిర్మాణాలు అసం పూర్తిగా ఉండడంతో తలకొండపల్లి మండల బిఆర్ఎస్ ప్టా వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి వారి ఇంటి నిర్మాణాలకు ఒక్కొక్కరికి 15 సిమెంట్ బ్యాగులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మచ్చేందర్, డేరంగుల అనంత రాములుల,ప్రశాంత్ రెడ్డి,ఇట్యాల రవీందర్, రత్న య్య, యాదయ్య,నల్ల పోతల రమేష్,సాయిబాబా,కోలా అశోక్, గాజుల ఆంజనేయులు, జోల లింగం యాదవ్,పల్లె ప్రవీణ్, కానుగుల మల్లేష్,మేస్త్రీ విజేందర్,తదితరులు పాల్గొన్నారు.

రవీంద్రనాథ్‌టాగూర్ 142వ జయంతి కార్యక్రమం

శామీర్‌పేట, మే 7, ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమరయోధులు రవీంద్రనా థ్‌టాగూర్ 142వ జయంతిని పురస్కరిం చుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. ఆదివారం శామీర్‌పేటలో రవీంద్రనాథ్‌టాగూర్ జయం తి కార్య క్రమాన్ని నిర్వహించారు. దీనిలో కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అష్టల్‌ఖాన్, నాయకులు పి. నర్సింహ్మారెడ్డి, బి.చందర్‌గౌడ్, నవీన్, మల్లేశ్ పలువురు తదితరులు పాల్గొన్నారు.

కుంగ్ ఫూ విద్యార్థులకు ఫిట్‌నెస్ టెస్ట్

జిల్లెడు చౌదరిగూడ, మే 07,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని కాస్లాబాద్ గ్రామంలో ఆదివారం కుంగ్ ఫూ విద్యార్థులకు ఫిట్‌నెస్ టెస్ట్ నిర్వహిం చినట్లు మాస్టర్ రాజు తెలిపారు. మండలంలోని ఫిర్జాపూర్, కాస్లాబాద్‌తాండ, ఆగిర్యాల, రావిర్యాల గ్రామాల నుంచి 49మంది విద్యార్థులు ఫిట్‌నెస్ టెస్ట్‌లో పాల్గొ న్నట్లు ఆయన తెలిపారు. ఇందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమ తులు, ప్రశంసాపత్రాలను అందజేశారు.మాస్టర్‌లు, రమేష్, బాల్‌రాజు, సురేష్, గ్రామస్తులు నర్సింహులు, యాదగిరిగౌడ్, లింగం పాల్గొన్నారు.

పెంజర్లలో ఘనంగా బొడ్రాయి పండుగ

కొత్తూర్, మే 07, ప్రభాతవార్త : పెంజర్ల గ్రామంలో బొడ్రాయి పండుగ ఘనంగా నిర్వహించారు. కొత్తూర్ మండల పరిధిలోని పెంజర్ల గ్రామంలో గ్రామ సర్పంచ్ మామిడి వసుంధరమ్మ ఆధ్వర్యంలో ఆదివారం బొడ్రాయి పండుగ ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... బొడ్రాయి ప్రతిష్టచేసి నేటికి ఐదు సంవత్సరాలు పూర్తయ్యాయి అందులో భాగంగా బొడ్రాయి పండుగ సంబ రాలు ఘనంగా నిర్వహించమన్నారు. అలాగే ఆ భగవంతుని దీవెనలు ఎల్లవేళలా గ్రామ ప్రజలపై ఉండాలని,గ్రామ ప్రజలు భక్తిశ్రద్దలతో పండుగ జరుపుకో వాలన్నారు. గ్రామంలో ప్రతి ఇంట్లో బొడ్రాయి బోనాల పండుగ వాతావరణం కనిపిస్తుందన్నారు. రైతులు, ప్రజలు సుఖసంతోషాలతో వ్యవసాయ రంగం పాడి పరిశ్రమలు అభివృద్ధి చెందేలా ఆ భగవంతుని దీవెనలు ఎల్లప్పుడు ఉండాలని భగవంతుని వేడుకున్నారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మామిడి శ్యాంసుం దర్‌రెడ్డి, ఎంపీటీసీ దేశాల అంజమ్మ, ఉపసర్పంచ్ పాముల రమేష్, వార్డు సభ్యులు పద్మారెడ్డి, కె.రమేష్, గ్రామ పెద్దలు బుల్కాపురం శ్రీనివాస్‌రెడ్డి, రంగారెడ్డి చెనారెడ్డి, మామిడి నవీన్‌రెడ్డి, ఎల్క శ్రీనివాస్‌రెడ్డి, మంద కుమార్, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

ఇరువర్గాల వారికి నచ్చజెపుతున్న పోలీసులు

మదనపల్లిలో మరోసారి భూవివాదం

-పోలీసుల జోక్యంతో ప్రశాంతం

శంషాబాద్ మే7,ప్రభాతవార్త : శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మదనపల్లి కొత్తతండా పరిధిలో ఆదివారం మరోసారి భూవివాదం రాజుకున్నది.గతకొన్ని రోజులుగా రెండు వర్గాల మధ్యన భూవివాదం జరుగుతుండడంతో పోలీసులు జోక్యం చేసుకొని ఇరువర్గాలకు నచ్చజెప్పి పంపించారు. కాగా ఆదివారం ఉదయం కొందరు గుర్తు తెలియని వ్యక్తులు మళ్లీ ఆ భూమిలోకి ప్రవేశించి తీష్ట వేయడంతో విషయం తెలుసుకున్న మరోవర్గం కూడా అక్కడికి చేరుకున్నారు.మైలారం సులోచన పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు 100నెంబర్‌కు డయల్ చేసి ఫిర్యాదు చేయడంతో పోలీసులు అక్కడికి వచ్చి రెండు వర్గాల వారిని వెళ్లిపోవాల్సిందిగా హెచ్చరించారు.దీనితో రెండు వర్గాలను అటు నుండి వెళ్లిపోవడంతో ప్రశాంతత నెలకొంది.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు మదుసూదన్‌గుప్తా

ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న దామరిగిద్ద మాజీ సర్పంచ్ మధుసూదన్‌గుప్త

చేవెళ్ల, మే 7, ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు,దామరిగిద్ద మాజీ సర్పంచ్ మదుసూదన్‌గుప్తా సూచించారు.ఆదివారం చేవెళ్ల మండలం పామెన గ్రామంలో శ్రీ సత్యసాయి సేవాసమితి వనస్థలిపురం సహకారంతో ఉచిత వైద్య శిబిరంను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు,దామరిగిద్ద మాజీ సర్పంచ్ మదుసూదన్‌గుప్తా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలను చైతన్యవంతం చేయాలని, ఉచిత వైద్య సేవలను ఉపయోగించుకునే విధంగా యువకులు పాటుపాడాలన్నారు. వైద్య పరిక్షలను చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేయాలన్నారు. చిన్న చిన్న వ్యాదులకు గ్రామాల్లో, పెద్ద వ్యాదులకు నగరంలోని అసుపత్రులల్లో చికిత్సలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ

పేదలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి : శ్రీగణేష్

రెజిమెంటల్ బజార్‌లో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న బిఆర్ఎస్ నేత శ్రీగణేష్ తదితరులు

అడ్డగుట్ట, మే 7 ప్రభాతవార్త: పేదలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు ఎస్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని బిఆర్ఎస్ నేత ఎన్.శ్రీగణేష్ తెలిపారు. శ్రీగణేష్ ఫౌండేషన్, కేర్ ఆసుపత్రి ముషీరాబాద్, అగర్వాల్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం రెజిమెంటల్ బజార్‌లో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీగణేష్ మాట్లాడుతూ వైద్య పరిక్షలు చేయించుకున్న రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. అదే విధంగా కంటి పరిక్షలు చేయించుకున్న వారికికంటి అద్దాలు, అపరేషన్లు కూడా ఉచితంగా చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సన్నీపాల్, సాయి, రజీనా, మారో య, శ్రీకాంత్, రోడీ జాన్‌సన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా: క్రిషాంక్

లోహాయ నగర్ బస్తీ నిద్రలో ప్రసంగిస్తున్న మన్నె క్రిషాంక్

కంటోన్మెంట్, మే 7 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం లోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ మన్నె క్రిషాంక్ తెలిపారు. శనివారం రాత్రి మోండా డివిజన్‌లోని లోహాయ నగర్‌లో నిర్వహించిన 7వ బస్తీ నిద్ర కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా క్రిషాంక్ మాట్లాడుతూ లోహాయ నగర్‌లో రోడ్లు,డ్రైనేజీ, మంచి నీరు వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపర్చేందుకు అంగన్ వాడి కేంద్రం ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తామన్నారు. బస్తీలో మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉందని స్థానికులు ఆయన దృష్టికి తీసుకురావడంతో వెంటనే ఆయన స్పందించిన తన సొంత నిధులతో ఆదివారం బోర్‌వెల్‌ను వేయించారు. అదే విధంగా పంపుసెట్‌ను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు ధా ర్ని, శ్యామ్, మోనీ, రఘు, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ అమ్మ వారి ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలి

కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షులు సదాకేశవరెడ్డి

ఖర్ఖానా ముత్యాలమ్మ ఆలయం వేడుకలకు హాజరైన సదాకేశవరెడ్డిని సత్కరించిన అభిమానులు

బేగంపేట మే 7, ప్రభాతవార్త : ఖర్ఖానా ముత్యాలమ్మ అమ్మ వారి ఆశీస్సులు ప్రజలందరిపైన ఉండాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు సదాకేశవరెడ్డి అన్నారు. ఆదివారం అమ్మ వారి ఆలయంలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలలో సదా కేశవరెడ్డి పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్క రించారు.ఈ సందర్భంగా సదాకేశవరెడ్డి మాట్లాడుతూ ముత్యా లమ్మ అమ్మవారి ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలతో పాటు ప్రజ లందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజు, తరుణ్, శేషు, మణి,సంతు, అశోక్‌గౌడ్, పాండు భక్తులు పాల్గొన్నారు.

హిందు ధర్మ పరిరక్షణ కొరకు కృషి

తెలంగాణ భజరంగ్‌సేనా అధ్యక్షులుగా నియమితులైన ఎన్.ఆర్.లక్ష్మన్‌రావు గుప్తకు సన్మానం

గోషామహల్,మే7ప్రభాతవార్త: హిందు ధర్మ పరిరక్షణ కొరకు తన వంతు కృషి చేస్తాననితెలంగాణ భజరంగ్‌సేనా అధ్యక్షులుగా నియమితులై భాద్యతలు స్వీకరించిన ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త అన్నారు.ఆదివారం గో సేవా ఆద్వర్యంలో లక్ష్మన్‌రావుగుప్త హన్‌మాన్ మందిరం,శ్యామ్‌బాబా దేవాలయంలో ప్రత్యేక పూ జలు చేశారు.ఈసందర్భంగా లక్ష్మన్‌రావు గుప్తను శాలువ కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు రంజని శ్రీరామోజ్, ప్రధాన కార్యదర్శి సూర్యశుక్లా, సిటి ఉపాధ్యక్షులు నందకిషోర్ అగర్వాల్, సునీల్ అగర్వాల్, కిరణ్, సంగం,రాజారాం,దీరజ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువ సంఘర్షణ
సభను విజయవంతం చేయాలి

చార్మినార్, మే 7 ప్రభాతవార్త : సరూర్‌నగర్ స్టేడియంలో ఈ నెల 8వ తేదీన జరగనున్న నిరుద్యోగ యువ సంఘర్షణ సభను విజయవంతం చేయాలని చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ కె.వెంకటేష్ పిలుపునిచ్చారు.ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ సభలో నిరుద్యోగ డిక్లరేషన్ ప్రకటించనున్నారని ఆయన తెలిపారు.టిపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం జరగనున్న నిరుద్యో గ నిరసన సభకు పాతబస్తీలోని అన్ని ప్రాంతాలు నుంచి నిరుద్యోగ యువతీ యువకులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని ఆయన కోరారు.

మానవసేవే మాధవ సేవగా భావించి వృద్ధులకు సేవలు అందించాలి

నిరుపేద వృద్ధ మహిళలకు చీరెలు పంపిణి చేస్తున్న డి.ప్రసన్న

సైఫాబాద్, మే 7 ప్రభాతవార్త: మానవ సేవే మాధవ సేవగా భావించి నిరుపేద వృద్ధ మహిళల అభ్యున్నతికి సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు పూర్తిగా సహకారం అందించా లని కార్ఖానా పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ డి.ప్రసన్న విజ్ఞప్తి చేశారు. సేవ చేయడం అనేది ఒక అవకాశమని, ఈ భాగ్యం అందరికి లభించదని వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మన:శాంతిని, తృప్తిని పొందాలని కోరారు. అంతర్జాతీయ మదర్స్ డేని పురస్కరించుకుని శ్రీకర సత్య సహకార సేవా సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం నాడిక్కడ నిరుపేద వృద్ధ మహిళలకు ఉచితంగా చీరెలు పంపిణి చేసిన సందర్భంగా ఆమె ప్రసంగించారు. మానవ జీవితంలో వృద్దాప్యం చివరి అంకమని ఆదశలో ఉన్న వృద్దులైన తల్లిదండ్రులను పిల్లలు ప్రేమ, అప్యాయతలతో చూసుకోవాలని వారి సమ స్యలను అవగాహన చేసుకుని పరిష్కారించాలని ఆమె సూచించారు. మహిళల జీవితం ఎంతో గోప్పదని, ఆదర్శవంతమైనదని, మహిళలు లేనిదే సమాజమే లేదన్నారు. నేటి మహిళలు విద్యావంతులుగా ఎదగి తమ కాళ్లపైన నిలబడి జీవితాన్ని కొనసాగిస్తున్నారని అన్ని రంగాలలో పురుషులతోపాటు రాణిస్తున్నారని ఆమె గుర్తు చేశారు. జన్మనిచ్చిన తల్లిని ఎవరు మరువరాదని తల్లికి సేవ అందించడం ఒక అదృష్టంగా భావించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య వ్యవస్థాపకుడు, హైకోర్టు న్యాయవాది నూతి శ్రీకర్‌శర్మ, సభ్యుడు మనిగండ్ల శ్రీనివాస్, ఎస్‌పిఓ నరేష్‌బాబు పాల్గొన్నారు.

పిల్లలకు విలువలతో కూడిన నాణ్యతమైన విద్యను అందించాలి

అడ్డగుట్ట, మే 7 ప్రభాతవార్త: చిన్నారుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు టీచర్లు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైందని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఆదివారం వెస్ట్ మారేడ్‌పల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన పీపల్‌ట్రీ ఫ్రీ స్కూల్‌ను ఆయన ప్రారంభించారు. నర్సరీ, ప్రే స్కూల్‌లో చేర్పించే పిల్లలకు విలువలతో కూడిన నాణ్య తమైన విద్యను అందిస్తే చిన్నారుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తితో వారు విద్యాపరంగా అభివృద్ధి చెంది బావి భారత పౌరులుగా ఎదుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చిర్రబోయిన మల్లేశ్ యాదవ్, సంతోష్ యాదవ్, శ్రావణ్ యాదవ్, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్లు బత్తుల నారాయణ, దేవులపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఠాకూర్ అమర్‌సింగ్

లబ్ధిదారునికి చెక్కును అందజేస్తున్న ఠాకూర్ అమర్‌సింగ్

మెహిదీపట్నం, మే 7, ప్రభాతవార్త : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని బిజెపి కార్వాన్ నియోజ కవర్గ ఇన్‌చార్జ్ ఠాకూర్ అమర్‌సింగ్ అన్నారు. ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అందినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్వాన్ నబ్జిమండికి చెందిన తన్వీర్ అహ్మద్ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార మంజూరైన రూ.30 వేల చెక్కును ఆదివారం గుడిమల్కాపూర్‌లోని పార్టీ కార్యాలయం లో అందజేశారు. ఈ సందర్భంగా ఠాకూర్ అమర్‌సింగ్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుం దన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొవాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి కార్వాన్ నియోజకవర్గ కన్వీనర్ ఆకుల గోవర్ధన్, గోల్కొండ జిల్లా ప్రధాన కార్యదర్శి డిజ్వర్‌సింగ్, మైనార్టీ మోర్చ నాయకులు అహ్మద్‌లు పాల్గొన్నారు.

కళాకారులను ప్రోత్సహించడం మంచి సంప్రదాయం

పురస్కారాలు ప్రదానం చేస్తున్న దృశ్యం

చిక్కడపల్లి, మే 7 ప్రభా తవార్త: గోల్డెన్‌స్టార్ వరల్డ్ రికార్డ్స్ ఫోరం, జనకల వేమూలవాడ సంయుక్త ఆధ్వర్యం లో కూచిపూడి, భరతనాట్యం, ఒగ్గుకథలు, క్లాసికల్ డ్యాన్సులు, సోషల్ సర్వీస్ రంగాలలో విశేషంగా ప్రతిభ కనబర్చి నందుకుగాను ప్రశం సా పత్రాలు అందించే కార్యక్రమం నిర్వాహక సంస్థ అధినేత, జానపద బ్రహ్మ, జానపద రత్న డాక్టర్ జవ్వాజి అంజయ్య ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళావేంకట దీక్షితులు కళావేదికలో జరిగింది. ముఖ్యఅతిథిగా బింగి నరేందర్‌గౌడ్, మల్కాజిగిరి కోర్టు పూర్వ జడ్జ్ బూర్గుల మధుసూదన్, సెంట్రల్ జోన్ అసెంబ్లీ ఏసీపీ రామ్‌దాస్ తేజావత్, నర్స య్య, ఫిలిం డైరెక్టర్ మాగంటి ప్రసాద్‌బాబు, ప్లైం టీవీసీఈఓ శ్రీనివాస్, భక్తి టీవీ సీఈఓ శ్రీనివాస్, జగిత్యాల ఎస్ఐ పిల్లి రామచంద్రంగౌడ్, కెవి.భక్తవత్సల తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజలకు కెసిఆర్ సమన్యాయం

మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ డి.రాజేశ్వర్‌రావు

సైఫాబాద్, మే 7 ప్రభాతవార్త: తెలం గాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ రాజ్యాంగం ప్రకారం పాలన కొనసా గిస్తు న్నారని, అన్ని వర్గాల ప్రజలకు న మన్యాయం అంది స్తున్నారని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి చెప్పారు. ప్రభుత్వం క్రైస్తవుల కోసం, క్రైస్తవ సమాజం కోసం మెరుగైన జీవనాన్ని అందించడానికి కృషి చేస్తున్నదని తెలిపారు. ఆదివారం ఎల్‌బి స్టేడియంలో జరిగిన వర్‌షిప్ కాన్ఫెరెన్స్‌లో ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలో కెసిఆర్ ఉన్నంతవరకు క్రైస్తవులు భయపడవలసిన అవసరం లేదని, వారు స్వేచ్ఛగా జీవించవచ్చునని మంత్రి చెప్పారు. ప్రస్తుతం దేశంలో పరిస్థిలు బాగోలేదని, అన్ని వర్గాల వారు సమానంగా జీవించవలసి ఉందని కాని పరిస్థిలు ఆ విధంగా లేవని విచారం వ్యక్తం చేశారు. యేసుక్రిస్తు ప్రేమ, కరుణ, సేవా, ఆనందంతో జీవించమని మార్గం చూపించారని, క్రిస్తు మార్గంను సమాజం అచరించాలని సూచించారు. క్రిస్టియన్ ఎమ్మెల్సీ డి.రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ కెసిఆర్ అన్ని మతాలను, అన్ని వర్గాలను గౌరవిస్తున్నారని చెప్పారు. దేశంలోని ఏ రాష్ట్ర సచివాలయంలో చర్చి లేదని, కాని తెలంగాణ రాష్ట్రంలోని సచివాల యంలో కెసిఆర్ అనుమతితో చర్చి నిర్మాణం కొనసాగుతున్నదన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ ప్రముఖ గాయకులు పెద్దఎత్తున ప్రార్థనలు నిర్వహించి భక్తిగీతాలను ఆలపించారు.

బ్రహ్మోత్సవాల ప్రారంభ సూచకంగా ధ్వజారోహణము

చిక్కడపల్లి, మే 7 ప్రభాతవార్త: చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్స వాల ప్రారంభ సూచకంగా ధ్వజారోహణ కార్యక్రమం అంగరంగ వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. ఆలయం వ్యవస్థాపక వంశీయులు జి.శ్రీనాథ్‌గౌడ్, ఈవో కె.రామాంజనేయులు ఆధ్వర్యంలో ఈ ఉత్స వాలు జరుగుతాయి. ఉత్స వాల్లో భాగంగా విష్వక్సేన పూజ, రక్షాబంధనము, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ట, హవనం కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం మహానివేదన, మంత్రపుష్పం నిర్వహించారు. అనంతరం ఈ ఉత్స వాల్లో భాగంగా భేరిపూజ, దేవతాహ్వానము, హవనము, బలిహ రణం వంటి కార్యక్రమాలు పూర్తయిన అనంతరం 'శేషవాహనసేవ' జరిగింది. కాగా ఆదివారం పల్లకీసేవ, రాత్రి హంసవాహనసేవ ఉంటుందని అధికారులు తెలిపారు.

ఉత్సాహంగా పాలపిట్ట సైక్లింగ్ రైడ్

జెండా ఊపి సైకిల్ రైడ్‌ను ప్రారంభిస్తున్న ఓంటేరు ప్రతాపరెడ్డి

గచ్చిబౌలి, మే 7 ప్రభాతవార్త : కాంక్రీట్ జంగిల్‌గా మారిన హైటెక్‌సిటీ నడిబొడ్డున దట్టమైన అడవిని తలపిస్తున్న బొటానికల్ గార్డెన్ సైక్లింగ్ పార్కులో సైకిల్ రైడ్ చేసిన ఔత్సాహికులు వింత అనుభూతిని పొందారు. తెలంగాణ స్టేట్ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(టిఎస్ఎఫ్‌డిసి), హైదరా బాద్ సైక్లింగ్ క్లబ్(హెచ్‌బిసి), వరల్డ్ సైక్లింగ్ అలయన్స్‌ల ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని పాలపిట్ట సైక్లింగ్ పార్కులో నిర్వహించిన పాలపిట్ట సైక్లింగ్ రైడ్, నైట్ సఫారీ పార్కు సైకిల్ రైడ్ ఉత్సాహంగా సాగింది. ఆదివారం ఉదయం నిర్వహించిన ఈ సైకిల్ రైడ్‌లో వేలాది మంది ఔత్సాహికులు పాల్గొన్నారు. కార్యక్రమానికి టిఎస్ఎఫ్‌డిసి చైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి, ఎండి డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, బ్రిటీష్ డిప్యూటీ హైకమీషనర్ గారెన్ విన్ ఓవెన్‌లు ముఖ్యఅతిథులుగా హాజరై జెండా ఊపి సైకిల్ రైడ్‌ను ప్రారం భించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈ సైకిల్ రైడ్ పాలపిట్ట సైక్లింగ్ పార్కుతో పాటు ఇంకా ప్రారంభించని నైట్ సఫారీ పార్కుల మీదుగా కొనసాగిందని తెలిపారు. ఈ సైక్లింగ్ పార్కులో సైకిల్ రైడ్ చేసే వారు దట్టమైన అడవిలో సైకిల్ తొక్కిన అనుభూతిని పొందుతా రన్నారు. 37 ఎకరాల్లో విస్తరించిన ఆటవీ భూమిలో పచ్చని చెట్లు, చెరువు కట్ట మీదుగా నెమళ్లు, బాతుల సంచారంతో సైకిల్ రైడ్ చేసే వారికి వింత అనుభూతి కలుగుతుందన్నారు. పాలపిట్ట సైక్లింగ్ పార్కులో హైదరాబాద్ సైక్లింగ్ క్లబ్ ఆధ్వర్యంలో గతంలో ఉన్న సైక్లింగ్ పార్కును పునరుద్దరించిం దని తెలిపారు. నూతనంగా అందుబాటులోకి తీసుకువచ్చిన పనులను ఈ సందర్భంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ సైక్లింగ్ అలయన్స్ మొదటి ఉపాధ్యక్షుడు డివి.మనోహర్, హైదరాబాద్ సైక్లింగ్ క్లబ్ అధ్యక్షుడు టి.సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాటర్‌బోర్డు కార్మికులకు వేతనాల పెంపు ప్రక్రియను వేగవంతం చేయాలి

హెచ్‌ఎండబ్లుఎస్ఎస్‌పి కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు పి.నారాయణ

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న హెచ్‌ఎండబ్లుఎస్ఎస్‌పి కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు పి.నారాయణ

చిక్కడపల్లి, మే 7 ప్రభాతవార్త: హైదరాబాద్ మెట్రోవాటర్‌బోర్డు లో పనిచేసే కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు వెంటనే జీవో 14, 60 అమలు చేయాలని హెచ్‌ఎండబ్లుఎస్ఎస్‌పి కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు పి.నారాయణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జీవోల ద్వారా వేతనాలు అమలు చేయాలని కోరుతూ రూపొందించిన గోడపత్రికను ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని బిఆర్‌టియు రాష్ట్ర కార్యాలయంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి కిరణ్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజారత్నం, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, విజయ కుమార్, మారుతి ప్రసాద్, వీరేశం, రమేశ్ తదితరులతో కలిసి ఆవిష్క రించి ప్రసంగించారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పరిధి లో పనిచేసే కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు, జిహెచ్ఎంసి కార్మికుల కు జీవోల ద్వారా వేతనాలు పొందుతున్నారని, కాని వాటర్‌బోర్డులో పని చేసే కార్మికులకు మాత్రం జీవో 11 ద్వారా తక్కువ వేతనాలు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీతాల పెంపు ప్రక్రియ పూర్తి అయిన సందర్భంలో వెంటనే వేతనాలు పెంచాలని బోర్డు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. కాని వేతనాలు పెంపు ఆలస్యం కావడం వల్ల కార్మికులంతా ఆందోళన చెందుతున్నారన్నారు. కార్మిక పక్షపాతి అయిన సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌లపై కార్మికులంతా నమ్మకంతో ఉండాలని కోరారు.

కళల పుట్టినిల్లు భారతదేశం.. కళల కాణాచి తెలంగాణ

రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

సభలో ప్రసంగిస్తున్న ఆర్.కృష్ణయ్య, దైవజ్ఞశర్మ, గుజ్జసత్యం, వీరేష్‌యాదవ్, ఏకవీర తదితర అతిథులు

నాంపల్లి, మే 7 ప్రభాతవార్త : కళలకు పుట్టినిల్లు అయిన భారతదేశం అతి ప్రాచీనకాలం నుండి 64 కళలు విరసిల్లుతూ కళాపరిమళాలను వెదజల్లుతూ ప్రపంచవ్యాప్తంగా కళల పుట్టినిల్లు, కళానిలయం, కళల ఆలయంగా పేరొందగా తెలంగాణ రాష్ట్ర కళల కాణాచిగా విరాజిల్లుతుందని రాజ్యసభ సభ్యుడు, జాతీ య బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. అయితే గత కొంతకాలంగా పాశ్చాత్య పోకడలు ఎక్కువై కళలపట్ల యువతకు ఆసక్తి తగ్గుతుండడం శోచనీయమని, కళలను, కళాకారులను అన్నివిధాలా కాపాడవలసిన, ఆదుకోవాల్సి న, ప్రోత్స హించాల్సి న బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు ప్రైవేట్ స్వచ్ఛంద, సాంస్కృతిక సంస్థలపైన కూడా ఉందని ఆయన స్పష్టం చేశారు. డా. నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కళలను ఎంతగానో ప్రోత్స హించారని, తెలుగుభాషా, కళల అభ్యున్నతకి ఏకంగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్నే నెలకొల్పారని ఈ సందర్భం గా ఆర్.కృష్ణయ్య గుర్తుచేశారు. నృత్యమాల నాట్యకళా వెల్ఫేర్ సొసైటీ, సిరి ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళా మందిరంలో జాతీయస్థాయి సంగీత నృత్య వేడుకలు సంస్థ డైరెక్టర్, ఆర్గనైజర్ ఎం.వీరేష్ యాదవ్, డా. ఎం.ఏకవీరల సారధ్యంలో వైభవోపే తంగా జరిగిన కార్యక్రమానికి ఆర్.కృష్ణయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి, విశిష్ట అతిథులు బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జసత్యం, దైవజ్ఞశర్మ, నాట్యగురువు రాధేశ్యామ్, వెంకట్‌యాదవ్ తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనం చేసి ఈ సంగీత నృత్యవేడుకలను ప్రారంభించి ప్రసంగించారు. సంగీత నాట్యకళలలో యోగా ఇమిడి ఉందని, పిల్లలలో మానసిక ఉల్లాసాన్ని, ఉత్తేజాన్ని చేకూర్చ డమే కాకుండా మేధస్సు, జ్ఞాపకశక్తి, శారీరక, మానసిక ఆరోగ్యం పెరిగి చైతన్యవంతులై విద్యతోపాటు అన్నిరంగాల్లో అద్భుతంగా రాణించి అత్యున్నత స్థాయిలకు చేరుకుంటారని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చిన్ననాటి నుండే పిల్లలను కళలవైపు మరల్చి ఆసక్తి, అనురక్తి పెంచాలని కృష్ణయ్య సూచించారు. నేటి సంగీత నృత్యప్రదర్శనల్లో పాల్గొ న్న కళాకా రులను ఆర్.కృష్ణయ్య అతిథుల చేతులమీదుగా ఘనంగా సన్మానించారు.

గాయనీ సత్యదీప్తికి 'సుస్వర గాన మాధురి' బిరుదు

చిక్కడపల్లి, మే 7 ప్రభాతవార్త: మధురమైన హిందీ తెలుగు పాటలను ప్రతిభావంతులైన గాయనీ గాయకులు ఆలపించి శ్రోతలను రంజింపచేశారు. ప్రముఖ సంగీత సంస్థ సుబ్బు మ్యూజిక్ అకాడమి అధినేత శ్రీధరం రామసుబ్రహ్మణ్యం తల్లిదండ్రులు శ్రీధరం హైమావతి రాఘవయ్య జ్ఞాపకార్థం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో రామసుబ్ర హ్మణ్యం, సత్యదీప్తితో కలిసి తమిళం, తెలుగు, హిందీ పాటలను ఎంఎస్ఎన్.రావు, కె.శ్రీనివాసరావు, బంధవి, శ్రీకుమార్ నాయర్, స్వప్న, అపర్ణ, రాణిరావు, ఉదయ్ భాస్కర్, శ్రీనివాసన్, కామేశ్వర రావు, కెఇ.రాజు, జెసి.శ్రీనివాస్‌రెడ్డి, రవిబాబు, హరీష్ శర్మ, రామ్ హరీష్, గానం చేశారు. ఈ సందర్భంగా సత్యదీప్తికి 'సుస్వర గానమాధురి' బిరుదును ముఖ్యఅతిథులుగా హాజరైన డాక్టర్ టివి.రావు దంపతులు, అర్చన వేంకటేశ్వరరావు దంపతులు, వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు ప్రదానం చేసి అభినందించారు.

గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ బిసి సెల్ అధ్యక్షులుగా శ్రీనివాస్‌యాదవ్

శ్రీనివాస్‌యాదవ్ నియమాక పత్రం అందచేస్తున్న గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్(బలాల్)

బేగంబజార్, మే 7 ప్రభాతవార్త: గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ బిసిసెల్ అధ్యక్షులుగా శ్రీనివాస్‌యాదవ్ నియమితులయ్యారు. బిఆర్ఎస్ ప్రధాన కార్యాలయంలో ఆయనకు నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్ (బిలాల్)చేతుల మీదుగా నియమాకపత్రం అందచేశారు.తనపై నమ్మకంతో ఈపదవి అప్పగించిన నియోజకవర్గం ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్‌కు,మంత్రులు కెటిఆర్,శ్రీనివాస్‌యాదవ్,మహమ్మద్‌అలీ, గ్రేటర్ అధ్యక్షులు మాగంటి గోపినాథ్ శ్రీనివాస్‌యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో బేగంబజార్ డివిజన్ బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ పూజవ్యాస్,బిఆర్ఎస్ నాయకులుశైలందర్‌కురమ, పప్పు,శంకర్,అనిత తదితరులు పాల్గొన్నారు.

దేశంలో పెరుగుతున్న తలసీమియా రోగుల సంఖ్య

నేడు ప్రపంచ తలసీమియా దినోత్సవం

చార్మినార్, మే 7 ప్రభాతవార్త : దేశంలో తలసీమియా వ్యాధిగ్రస్థుల సంఖ్య రోజు,రోజుకు పెరిగి పోతున్నారు..ఒక సారి తలసీమియా వ్యాధి బారిన పడిన రోగులు బ్రతికున్నంత కాలం తప్పని సరిగా డాక్టర్ సలహా మేరకు మందులు వాడవలసి ఉంటుంది.తలసీమియా వ్యాధి రక్తానికి సంబంధించిన ఆవలక్షణం.తలసీమియా వల్ల ఎర్ర రక్త కణాల జీవిత కాలం తగ్గి పోతుంది.పుట్టిన 6 నెలలు నుంచి 18 నెలలలోపు చిన్నారులకు రక్తహీనత,పెరుగుదల బాగలేక పోవటం,కాలేయం ప్లీహం వ్యాకోచించడం వంటి తలసీమియా వ్యాధి ప్రధాన లక్షణాలు తలసీమియా వ్యాధి బారిన పడిన చిన్నారులకు తగిన వైద్య చికిత్సలు సకాలంలో అందక పోతే కొద్ది సంవత్సరాలు తర్వాత మరణిస్తారు. తరచుగా రక్తం ఎక్కించటం,మందులు వాడటంతో పాటు ఆధునిక వైద్య చికిత్సలు అందుబాటులోకి రావటంతో తలసీమియా వల్ల మరణాలు సంఖ్య చాలా వరకు తగ్గాయి.భారత దేశ జనాభాలో 3.5 కోట్ల మంది తలసీమియా క్యారియర్స్ ఉన్నారు.కాగా ఒక అంచనా ప్రకారం భారత దేశంలో ప్రతీ సంవత్సరం 10 నుంచి 12 వేల వరకు తలసీమియా మేజర్ పిల్లలు జన్మిస్తున్నారు. హెచ్‌బి ఎలక్ట్రోపోరోసిస్ పరీక్ష ద్వారా తలసీమియా లేదా సికిల్ సెల్ వ్యాధి ఉన్నట్లు తెలుస్తుంది.తలసీమియా వ్యాధిగ్రస్థులకు ప్రతీ మూడు వార

అల్లూరి పోరాట స్ఫూర్తితో పనిచేయాలి : వడ్డేపల్లి

అల్లూరి సీతారామరాజుకు నివాళులు అర్పిస్తున్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

మూసాపేట, మే 7, ప్రభాతవార్త : స్వాతంత్ర సమరయోధుడు, బ్రిటీషర్ల తూటాలను ఎదురించి మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 99వ వర్థంతి సందర్భంగా ఆ మహనీయుడికి బీజేపి సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు నివాళులు అర్పించారు. ఆదివారం కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలోని అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధైర్యానికి, శౌర్యానికి అల్లూరి నిర్వచనంలాంటివారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక బీజేపి నాయకులు మువ్వ సత్యనారాయణ, గజ్జల యోగానంద్, కొరదాల నరేష్, కళ్యాణి దుర్గప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరుద్యోగ సభను విజయవంతం చేయండి

పిసిసి సభ్యులు డా.సత్యం శ్రీరంగం

మూసాపేట, మే 7, ప్రభాతవార్త : ఇంటికో ఉద్యోగం కెసిఆర్, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలని మోదీ, యువత ఆశలతో ఓట్లతో చెలగాటమడారని పిసిసి సభ్యులు డా.సత్యంశ్రీరంగం పేర్కొన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మతం మద్యం మత్తులలో ముంచి పబ్బం గడుపుకుంటున్నారని, నిరుద్యోగ భృతి ఇస్తామని కెసిఆర్ మాట తప్పారరన్నారు. 3116 చొప్పున ఇప్పటికీ 1,68,264 ప్రతి నిరుద్యోగికి బాకీ ఉన్నారని అన్నారు. తెలంగాణ నిరుద్యోగులకు, వారిపై అధారపడిన కుటుంబాలకు అందరికి బిఆర్ఎస శోకాలే మిగిల్చిందన్నారు. యువత బాగుంటే దేశం బాగుంటుందని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి కల్పిస్తుందని అన్నారు. యువత ఆకాంక్షలు, అమరుల ఆశయాలు నెరవేర్చేందుకు యువ సంఘర్షణ సభకు ప్రియాంక గాంధీ వస్తున్నారని అన్నారు. ఈ సభకు కూకట్‌పల్లి నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు.

వైభవంగా భవానీ శివసాయి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి, మే 7 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గం భగవత్ గుడా బుద్వేల్ గ్రామంలోని శ్రీ భవానీ శివసాయి ఆంజనేయ స్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.మైలార్ దేవ్‌పల్లి డివి జన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం లోని ప్రతీ వ్యక్తి భక్తి మార్గంలో నడవాలని కోరారు.దేవాలయం కమిటి ప్రతినిధులు కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డిని శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజ్‌గోపాల్,దేవాలయం కమిటి అధ్యక్షులు, రమేష్,మధు,బాల్‌రామ్,రాజు, టి.చిన్నా, పాండుయాదవ్,శ్రీ కాంత్‌రెడ్డితో పాటు శ్రీ భవానీ శివ సాయి ఆంజనేయ స్వామి దేవాలయం కమిటి ప్రతి నిధులు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా నవగ్రహాల ప్రతిష్టాపన

నవగ్ర హాలకు పూజలు నిర్వహిస్తున్న మహా లక్ష్మీరామన్ గౌడ్ దంపతులు

హైదరాబాద్, మే 7 ప్రభాతవార్త: హిమాయత్‌నగర్ డివిజన్‌లోని విఠల్‌వాడిలోగల శ్రీవీరాంజనేయస్వామి దేవాలయంలో ఆదివారం నవగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మీరామన్‌గౌడ్ పాల్గొని ప్రత్యేంగా పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో బిజెపి రాష్ట్ర నాయకుడు రామన్‌గౌడ్, నగర నాయకులు నర్సింగ్‌గౌడ్, జైస్వాల్, పద్మజా, హితేష్, ఎంవి రావు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పర్యాటక శాఖ హిందీ సలహాదారుగా చంద్రదేవ్ కావడే

కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డిని సత్కరిస్తున్న చంద్రదేవ్ కావడే

సైఫాబాద్, మే 7 ప్రభాతవార్త: కేంద్ర పర్యాటక శాఖ హిందీ సలహాదారుగా హిందీ ప్రచార సభ హైదరాబాద్ అధ్యక్షుడు ప్రొఫెసర్ చంద్రదేవ్ కావడే నియామకం అయినారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం నాడిక్కడ కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డిని మర్యాదపూర్వకరంగా కలిశారు. ఆయన మంత్రి కిషన్‌రెడ్డిని ఘనంగా శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హిందీ ప్రచార సభ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి ఎస్.గైబువల్లి, పరీక్షల కార్యదర్శి ప్రొఫెసర్ సురేష్‌పురి, శృతికాంత్, భారతి, హాజీవల్లి, కె.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రదేవ్ కావడే మాట్లాడుతూ పర్యాటక శాఖలో హిందీ భాషాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు.

యువతీ యువకులకు ఆట వస్తువులు పంపిణీ

ఆట వస్తువులు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్

మైలార్‌దేవ్‌పల్లి, మే 7 ప్రభాతవార్త : రాజేంద్ర నగర్ నియోజకవర్గం, అత్తాపూర్ డివిజన్ బిజెపి కార్యాలయంలో ఆదివారం డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరీశంకర్ అత్తాపూర్ గ్రామం, పాండు రంగా నగర్, హైదర్‌గూడ, లక్ష్మీనగర్‌తో పాటు పలు బస్తీలకు చెందిన యువతీ యువకులకు, చిన్నారులకు ఆట వస్తువులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్ మాట్లాడుతూ ఆటలలో యువత తమ ప్రతిభను కనపరచాలని కోరారు.బిజెపి నాయకులు బిటుకూరి సిద్దేశ్వర్ కడెం,మల్లేష్,వెంకట్‌రెడ్డి,విజయస్వామి, గణేష్,స్టార్ చిన్నరాజుతో పాటు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు



రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారీఖ్ అన్సారీని సీనియర్ బిఆర్ఎస్ నాయకులు అనిల్ కమార్ కలిసిన్నటి చిత్రం

చార్మినార్, మే 7 ప్రభాతవార్త : రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్‌గా పదవి బాద్యతలు స్వీకరించిన తారీఖ్ అన్సారీని చార్మినార్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకులు అనిల్ కుమార్, మహ్మద్ ఇస్మాయిల్ కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా సీనియర్ బిఆర్ఎస్ నాయకులు అనిల్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలోను అభివృద్ది చెందుతున్నదని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతీ ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆయన తెలియజేశారు.

బస్టాప్ నుంచి ఓ విద్యార్థినిని కిడ్నాప్ చేసేందుకు యత్నం.. ఐదుగురిపై కేసు నమోదు

బేగంపేట మే 7, ప్రభాతవార్త : బస్సులో నుంచి దిగిన ఓ విద్యార్థినిని కిడ్నాప్ చేసేందుకు యత్నించిన ఐదు మందిపై బేగంపేట పోలీసులు కేసు నమోదు చేసారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.బేగంపేట కు చెందిన విద్యార్థిని (19)ఖైరతాబాద్ లోని ఓ కాలేజీలో చదువుకుంటుంది.ప్రతి రోజు లాగానే కళాశాలకు వెళ్లిన విద్యార్థిని శనివారం సాయంత్రం గం6.30ల ప్రాంతంలో ఖైరతాబాద్ బస్టాప్‌లో బస్సు కోసం ఎదురుచూస్తూ తన స్నేహితురాలితో మాట్లాడుతుండగా గుర్తు తెలియని ఓ యువకుడు ఈ దృశ్యాన్ని వీడియో తీసాడు. అక్కడి నుంచి ఆ బాలిక 49ఏ నెంబరు బస్సు ఎక్కి బేగంపేట హెచ్‌పీఎస్ ముందు ఉన్న బస్టాప్‌లో దిగబోతుండగా ఆటోలో వచ్చిన ఐదు మంది బస్సు ముందు ఆటోను అడ్డుగా పెట్టి విద్యార్థినిని బలవంతంగా లాక్కొని వెళ్లేందుకు ప్రయత్నించారు. ఇది గమనించి అప్రమత్తమైన బస్సు కండక్టర్, ఇతర ప్రయాణికులు స్థానికులు నిందితులను అడ్డుకుని డయల్ 100కు సమాచారం ఇచ్చారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సీమా బాసిత్ అహ్మద్(50), సోఫియాతాజ్(40), హలీమా బజబర్(30), మహ్మద్ ఆలీ సోమాలి(23), మహ్మద్ ఫహద్ ఆలీ(23)లను అదుపులోకి తీసుకున్నారు. బాధిత విద్యార్థిని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న బేగంపేట పోలీసులు విచారణ జరుపుతున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తా

తిరుమలగిరి,మే 7 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని శ్రీగణేష్ అన్నారు. ఆదివారం కంటోన్మెంట్ బోర్డు 7వ వార్డు పరిధిలోని సాయిబాబా హట్స్ బస్తీ వాసుల విన్నపం మేరకు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయిబాబా హట్స్‌లో పాదయాత్ర చేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సాయిబాబా హట్స్‌లో ప్రధానంగా మంచినీటి సమస్యతో పాటు మరుగుదొడ్లు, డ్రైనేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని బస్తీలు శ్రీగణేష్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలు ఎదురొ్కంటున్న సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి బస్తీలో నెలకొన్న సమస్యలకు పరిష్కార మార్గం చూపిస్తానని, అదే విధంగా సాయిబాబా హట్స్‌లో ప్రజలునీటి సమస్యతో అల్లాడుతున్నారని, దానికి తన సొంత డబ్బులతో మంచినీటి సింటెక్స్ ట్యాంక్‌లను ఏర్పాటు చేయిస్తానని చెప్పారు. కాలనీలో మహిళలు మరుగుదొడ్లు లేక ఇబ్బందులకు గురౌతున్నారని తన దృష్టికి తేవడంతో పాడైన మరుగుదొడ్ల పునర్ నిర్మాణంతో పాటు మరో కొన్ని మరుగుదొడ్లను నూతన నిర్మాణాలను చేపట్టి అందుబాటులోకి తెస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు శ్యామ్, గురుమూర్తి, రాజు, నాగరాజు, లక్ష్మి, సురేఖ, విజయ తదితరులు పాల్గొన్నారు.

నాయిని ఆశయ సాధనకై యువత పాటుపడాలి

నాయిని నరసింహారెడ్డి మెమోరియల్ క్రికెట్‌లీగ్-2 లో పాల్గొన్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

క్రికెట్ లీగ్ లో పాల్గొన్న బండారు దత్తాత్రేయ

ధర్నాచౌక్, మే 7, ప్రభాతవార్త: పేదల పక్షపాతి, కార్మిక నేత నాయిని నరసింహారెడ్డి ఆశయాల సాధనకై యువత పాటుపడాలని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో నాయిని నరసింహారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న క్రికెట్ లీగ్-2 పోటీలకు హాజరై బండారు దత్తాత్రేయ, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, వికారాబాద్ ఎస్పీ కోటిరెడ్డి, నాంపల్లి కోర్టు జడ్జి సౌజన్య, ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు నాయిని దేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నేత ఎం.ఎన్.శ్రీనివాసరావులు నాయిని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ యువత క్రీడలలో రాణించి, తమ నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. నాయిని నరసింహారెడ్డి రాజకీయాలకు అతీతంగా పేదల అభివృద్ధే లక్ష్యంగా పనిచేశారని, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన అలుపెరుగని పోరాటం చేశారని గుర్తు చేశారు. నాయిని నరసింహారెడ్డి జయంతిని పురస్కరించుకుని యువతను ప్రోత్సహిస్తూ క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించటం అభినందనీయమన కొనియాడారు. నిర్వాహకులు వి.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రెండవ రోజు సాయంత్రం కొనసాగిని మ్యాచ్‌లలో 41 టీంలు పాల్గొన్నాయని తెలిపారు. ఫైనల్ మ్యాచ్ ఈనెల 12 నాయిని నరసింహారెడ్డి జయంతి రోజున జరుగుతుందని, గెలుపొందిన విజేతకు లక్ష రూపాయలు, ద్వితీయ బహుమతిగా 50 వేల రూపాయల నగదు బహుమతి అందచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు కల్వగోపి, బల్లేకారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు : మంత్రి శ్రీనివాస్‌గౌడ్



అల్లూరి సీతారామరాజు విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి శ్రీనివాసగౌడ్

ధర్నాచౌక్, మే 7, ప్రభాతవార్త: స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని మంత్రి శ్రీనివాసగౌడ్ కొనియాడారు. ఆదివారం అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ట్యాంక్‌బండ్‌పై ఉన్న సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా శ్రీనివాసగౌడ్ మాట్లాడుతూ ఆదివాసి గిరిజనుల కోసం ఎనలేని పోరాటం చేసిన అల్లూరి సీతారామరాజు స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు అభిమానులు పాల్గొన్నారు.

మోడీ భావజాలాన్ని యువతకు చేర్చడమే లక్ష్యం

నమో హైదరాబాద్ ఫౌండర్ ఆజాద్ బాబు

లోగో ఆవిష్కరిస్తున్న ఆజాద్‌బాబు, పద్మావీరప్పనేని, అశోక్‌పట్నాయక్

హైదరాబాద్,మే 7,ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా ఉన్న యువత దగ్గరికి మోదీ భావజాలాన్ని తీసుకెళ్లడమే లక్ష్యంగా నమో హైదరాబాద్ వేదికను ఏర్పాటు చేశామని ఫౌండర్ ఆజాద్ బాబు అన్నారు. ఈమేరకు ఆదివారం బంజారా హిల్స్‌లో జరిగిన కార్యక్రమంలో బిజెపి జాతీయ మహిళా మోర్చా సభ్యురాలు డాక్టర్ పద్మా వీరప్పనేని, కన్వీనర్ అశోక్ పట్నా యక్‌లతో కలిసి నమో హైదాబాద్ లోగో, వెబ్‌సైట్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో యువత పాత్ర ఎక్కువగా ఉంది కాబట్టి దేశాభివృద్ధి కోసం పాలుపంచుకునేలా ప్రభుత్వ విధానాలపై అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. నరేంద్ర మోదీ చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు మరిం త దగ్గరగా తీసుకెళ్లేందుక కృషి చేస్తామన్నారు.

తలనొప్పి భరించలేక యువకుడి ఆత్మహత్య

సంజీవరెడ్డి నగర్, మే 7, ప్రభాతవార్త : తలనొప్పి భరించలేక ఓ యువకుడ ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్స్‌పెక్టర్ సైదులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపల్లి గ్రామం, అనంతపురం జిల్లాకు చెందిన ఎన్.శివప్రసాద్ రెడ్డి (22) సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తున్నాడు. నెల రోజుల క్రితం సంజయ్ గాంధీ, ఎల్లారెడ్డిగూడలో నివాసం ఉంటున్న వారి బాబాయ్ ఇంటికి వచ్చారు. గత రెండు సంవత్సరాల నుండి బ్రెయిన్‌లో ప్రాబ్లెమ్ వలన తలనొప్పితో బాధపడుతూ ఉండగా ఒకసారి ఆపరేషన్ కూడా చేయించారు. ప్రస్తుతం మందులు వాడుతున్నారు. సుమారు 5 రోజుల క్రితం వారి బాబాయ్, పిన్ని బంధువుల వివాహం నిమిత్తం అనంతపురం వెళ్లగా ఒంటరిగా ఉంటున్నాడు. కాగా శనివారం అర్ధరాత్రి తీవ్రంగా తలనొప్పి రావడంతో భరించలేక సూసైడ్ నోట్ రాసి, ఇంట్లో గడియ పెట్టుకొని ఫ్యాన్‌కి ఉరేసుకుని మరణించినట్లు పోలీసులు తెలిపారు.

మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలి : కొంతం దీపిక

బండిమెట్టులో నర్సింహ్మ స్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ కొంతం దీపిక

అడ్డగుట్ట, మే 7 ప్రభాతవార్త: మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజిస్తే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక తెలిపారు. బండి మెట్టులో ప్రసిద్ధిగాంచిన శ్రీ లక్ష్మి నర్సింహ్మ స్వామి ఆలయంలో నిర్వహించిన స్వామి వారి జయంతి ముగింపు వేడుకల్లో ఆమె పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొంతం నరేష్, వీరవర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారందరికి డబుల్‌బెడ్ ఇల్లు మంజూరు

మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు మెమెంటోఅందచేస్తున్న బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్

అఫ్జల్‌గంజ్, మే7 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం అర్హులైన వారందరికి డబుల్‌బెడ్ రూమ్ మంజూర్ చేస్తుందని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు.నాంపల్లి,కార్వాన్ నియోజకవర్గాలకు చెందిన బిఆర్ఎస్ ఇన్‌చార్జ్‌లు సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్, జీవన్ సింగ్‌లు మంత్రి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఇటివల బొజ్జగుట్టలోని డబుల్‌బెడ్‌రూమ్ నిర్మాణ సమస్యను పరిష్కరించడంలో ప్రత్యేక చొరవ చూపిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి మెమెంటోను అందచేశారు. ఈకార్యక్ర మంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మాయావతి బహిరంగ సభకు తరలి వెళ్లిన బీఎస్పీ నేతలు

ధర్నాచౌక్, మే 7,ప్రభాతవార్త: ఆదివారం సరూర్‌నగర్‌లో బీఎస్పీ అధ్యక్షురాలు బెహన్ జి కుమారి మయావతి బహిరంగ సభకు ముషీరాబాద్ నుండి బీఎస్పీ నేతలు బైక్ ర్యాలీగా తరలి వెళ్లారు. బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు సికింద్రాబాద్ జిల్లా వ్యాప్తంగా కలసి నిర్వహించిన బైక్‌ర్యాలీ లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని ఎన్టీఆర్ స్టేడియం నుండి ప్రారంభమై సరూర్‌నగర్ స్టేడియంకు చేరుకుంది. ఈ ర్యాలీలో సికింద్రాబాద్ ఇన్‌చార్జి పోచగారి నరేందర్, మైనార్టీ నేతలు అబ్రార్ హుస్సేన్, మహ్మద్ షఫీ, ఇతర నేతలు పిల్లా బాలరాజు, విశ్వచారి, నందకుమార్, సత్యనారాయణ, శాంసన్, దినకర్, దొరపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ అవకాశాల పేరిట నకిలీ కాల్‌సెంటర్లతో మోసాలు

హైదరాబాద్, మే 7 ప్రభాతవార్త : ఉద్యోగ అవకాశాల పేరిట నకిలీ కాల్‌సెంటర్‌తో మోసాలకు పాల్పడిన చక్రధర్‌గౌడ్ లీలలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయి. బయటకు సామాజిక సేవకుడిగా కనిపిస్తూ అడ్డదారిలో రూ.కోట్లు కూడబెట్టినట్లు పోలీసులు దర్యాప్తులో వెల్లడైంది. సిద్దిపేటకు చెందిన చక్రధర్‌గౌడ్‌ను ఉద్యోగాల పేరిట మోసాలకు పాల్పడిన కేసులో నగర టాస్క్‌ఫోర్స్, సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. మరిన్ని వివరాలు రాబట్టేందుకు సైబర్ క్రైమ్ పోలీసులు మూడు రోజుల కస్టడీకి తీసుకున్నారు. రెండు రోజులుగా నిందితుడి నుంచి కీలక వివరాలు సేకరించినట్లు తెలుస్తోంది. సిద్ధిపేటకు చెందిన చక్రధర్‌గౌడ్ నగరంలో ఓ బ్యాంకులో ఎగ్జిక్యూటివ్‌గా పనిచేశాడు. అనంతరం రాజకీయంగా పేరు పదవులు సంపాదించేందుకు కావాల్సిన డబ్బు కోసం మోసాలను ఎంచుకున్నాడు. 2018లో నకిలీ కాల్‌సెంటర్ ఏర్పాటు చేశాడు. సొంత రాష్ట్రంలో మోసాలకు పాల్పడితే పోలీసులకు ఫిర్యాదు చేస్తారనే ఉద్దేశంతో ఇతర రాష్ట్రాల యువతను లక్ష్యంగా చేసుకున్నాడు. ప్రముఖ జాబ్ పోర్టల్ నుంచి 10వేల మంది నిరుద్యోగుల వివరాలను రూ.30వేలకు కొనుగోలు చేశాడు. నాలుగేళ్లలో ఎపి, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడులకు చెందిన వేలాది మంది యువతీయువకుల వివరాలు సేకరించారు. 45రోజులు వరసగా కాల్‌సెంటర్ ద్వారా రూ.50లక్షలు సంపాదించటమే ఇతడి లక్ష్యం. ఇప్పటివరకూ 11 సార్లు ఇదే తరహాలో మోసం చేశాడని, 40వేల మంది నుంచి రూ.50 కోట్లు కాజేసినట్లు నిర్ధారణకు వచ్చారు. ఇందుకు పలు సిమ్‌కార్డులు, 20కు పైగా బ్యాంకు ఖాతాల ద్వారా లావాదేవీలు నిర్వహించాడు. ఈ వ్యవహారంలో 10 పెట్రోల్ బంకుల సహకారం తీసుకున్నట్లు గుర్తించారు. ఈ బంకుల నిర్వాహకులకు నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా డేటాను విక్రయించిన వెబ్ పోర్టల్‌పై చర్యలు తీసుకోవాలని పోలీసులు భావిస్తున్నారు. కొట్టేసిన సొమ్ముతో సిద్ధిపేటలో కుటుంబసభ్యుల పేరిట 10 ఎకరాలు కొనుగోలు చేసినట్లు గుర్తించారు. బాచుపల్లిలో 5 ప్లాట్లతో పాటు 5 ఖరీదైన కార్లు కొన్నట్లు తెలుస్తోంది. పెద్దమొత్తంలో డబ్బు రాగానే విలాసవంతమైన జీవితం, కాన్వాయ్.. అనుచరులతో హల్‌చల్ చేసేవాడు. రైతులకు సాయం చేసేందుకు ట్రస్ట్ ఏర్పాటు చేసి మోసాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేసినట్లు ఆధారాలు సేకరించారు. పోలీసులు అరెస్ట్ చేస్తారనే సమాచారంతో కీలక ఆధారాలను మాయం చేసినట్లు తెలుస్తోంది.

ఊపిరాడడం లేదు..!

నిబంధనలకు నీళ్లొదిలిన పరిశ్రమలు

కాలుష్యంతోనే సహజీవనం చేస్తున్న ప్రజలు

హైదరాబాద్, మే 7 ప్రభాతవార్త : నిబంధనలు పాటించని పరిశ్రమల నుంచి వస్తున్న ఘాటైన వాసనలతో పరిసర ప్రాంతాల ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. హైదరాబాద్‌లోని పారిశ్రామిక ప్రాంతాల్లో 17 అత్యంత కాలుష్యకారక కేటగిరీలకు చెందిన పరిశ్రమలున్నాయి. ముఖ్యంగా జీడిమెట్ల, బాలానగర్ పరిశ్రమల ప్రభావం పరిసర ప్రాంతాల్లో స్పష్టంగా కనిపిస్తుంది. వీటి రసాయన వ్యర్థాలతో సహజనీటి వనరులు అత్యంత కాలుష్యంగా మారుతున్నాయి. భూగర్భ జలాల్లోని నీరు సైతం రంగు మారుతోంది. ఇది అత్యంత ప్రమాదకరమని ఇప్పటికి నిపుణులు హెచ్చరిస్తూనే ఉన్నారు. మరోవైపు వాయు కాలుష్యం కూడా పెరుగుతుండటంతో గాలి నాణ్యత తగ్గుతోంది. హైదరాబాద్ మొత్తంలో ఎక్కువ వాయు కాలుష్యం కలిగిన ప్రాంతాలుగా బాలానగర్, జీడిమెట్ల ఉన్నాయి. బాలానగర్‌లో గరిష్ట ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ) 169గా ఉండగా, జీడిమెట్లలో 148గా ఉంది. ఏక్యూఐ 100 దాటితే శ్వాసకోశ వ్యాధులు, అస్తమా లాంటి సమస్యలూ పెరుగుతాయి. ప్రభుత్వం ఈ పరిశ్రమల పట్ల ఇలాగే వ్యవహరిస్తే కాలుష్యం మరింతగా పెరిగే అవకాశాలున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

పారిశ్రామిక ప్రాంతమైన జీడిమెట్లలో జల, వాయు కాలుష్యం పెరుగుతోంది. ఇక్కడి కాలుష్య కారక పరిశ్రమలను ఇతర ప్రాంతాలకు తరలించాలి. వివిధ ప్రభుత్వ సంస్థల అధ్యయన నివేదిక సారాంశమిది. సమస్య తీవ్రత దృష్ట్యా స్పందించిన ప్రభుత్వం వెయ్యికి పైగా ఉన్న అత్యంత కాలుష్య కారక పరిశ్రమలను ఔటర్ రింగ్‌రోడ్డు వెలుపలికి తరలిస్తామని జనవరి 2017లో ప్రకటించింది. నాలుగున్నరేళ్లు దాటుతున్నా ఎక్కడవేసిన గొంగలి అక్కడే ఉంది. మరోవైపు కాలుష్యం మాత్రం ప్రమాదకర స్థాయికి చేరుతోంది. పరిశ్రమలను రెడ్, ఆరెంజ్, గ్రీన్, వైట్ నాలుగు విభాగాల్లో వర్గీకరిస్తారు. ఇందులో రెడ్ కేటగిరీ పరిశ్రమలు అత్యంత కాలుష్యకారకం కాగా తర్వాతి స్థానాల్లో ఆరెంజ్ కేటగిరీ ఉంది. ఈ రెండు విభాగాల్లో పరిశ్రమలకు అనుమతులు ఇచ్చేముందు ప్రభుత్వం అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఈ పరిశ్రమల ద్వారా వెలువడే జల కాలుష్యం ప్రభావం భూగర్భ జలాలపైనా ఉంటుంది. ఇలాంటి పరిశ్రమల్లో జీరో లిక్విడ్ డిశ్చార్జ్ (జెడ్ఎల్‌డీ) లాంటి వ్యవస్థలను తప్పనిసరిగా ఏర్పాటుచేయాలన్న నిబంధనలున్నాయి. గతంలోనే ఏర్పాటైన ఇలాంటి పరిశ్రమలు సైతం నిర్దిష్ట కాలపరిమితిలోపు జెడ్ఎల్‌డీ లాంటి వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. అయితే జీడిమెట్ల, బాలానగర్, ఎద్దుమైలారం, బాచుపల్లి పారిశ్రామిక ప్రాంతాల్లో రెడ్, ఆరెంజ్ కేటగిరీ పరిధిలోని అత్యంత కాలుష్య కారక పరిశ్రమలు 1545 ఉన్నాయని గతంలో కాలుష్య నియంత్రణ మండలి గుర్తించింది. ఇందులో 385 పరిశ్రమలు ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) వెలుపల ఉండగా, 1160 నగరంలోనే ఉన్నాయి. వీటిని ఓఆర్ఆర్ వెలుపలికి తరలిస్తామని జనవరి 2017లోనే ప్రభుత్వం ప్రకటించింది. అప్పటి నుంచి కాలుష్య స్థాయి పెరుగుతూనే ఉంటుండగా... తరలింపు ప్రక్రియ మాత్రం ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. 1160 పరిశ్రమ

కళ్యాణోత్సవ జరుపుతున్న దృశ్యం

వీరభద్రాలయంలో ఘనంగా కళ్యాణోత్సం

టేక్మాల్, మే 7 ప్రభాతవార్త: మండలం పరిధిలోని బొడ్మట్‌పల్లి శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చన అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చరణ మధ్య కళ్యాణ వేదికపై భద్రకాళీ, వీరభద్రుల కళ్యాణం కమనీయంగా జరిగింది. లోక కల్యాణార్థం కోసం తలపెట్టిన ఈ కార్యక్రమానికి ఏడుపాయల దేవస్థాన కమిటీ చైర్మెన్ బాలగౌడ్ స్వప్న దంపతులు అమ్మవారి, స్వామికి పట్టువస్త్రాలను సమర్పించారు. ఆలయ కమిటీ చైర్మన్ బస్వరాజ్ పాటిల్ స్వాగతం తెలిపారు. కళ్యాణోత్సవానికి 11 మంది దంపతులు, వివాహోత్సవ కార్యక్రమానికి పెళ్లి పెద్దలుగా మారారు. చుట్టుపక్కల గ్రామస్థులు భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదలు స్వీకరించారు. సాయంత్రం గ్రామంలో నిర్వహించిన విగ్రహాల ఊరేగింపులో స్వాములు చేసిన విన్యాసాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది.

వీరభద్రుడిని దర్శించుకున్న మాజీ మంత్రి దామోదర్

ఉమ్మడి రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ, కూతురు త్రిషలు బొడ్మట్‌పల్లి గ్రామంలోని శ్రీభద్రకాళీ సమేత వీరభద్రున్ని ఆయన దర్శించుకున్నారు. జడ్పీటీసీల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు రమేష్ వీరభద్రున్ని వేర్వేరుగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మెన్ బస్వరాజ్ పాటిల్ వారికి శాలువలు కప్పి సన్మానించారు.

పోలీస్ ఠాణా భవన నిర్మాణానికి స్థల పరిశీలన

ఠాణా నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

రామచంద్రాపురం, మే 7, ప్రభాతవార్త: తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో నూతనంగా పోలీసు ఠాణాను ఏర్పాటు చేస్తున్నట్లు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కొల్లూర్ పోలీసు ఠాణా భవన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ పోలీసు ఠాణాను తాత్కాలికంగా ఉస్మాన్‌నగర్‌లో ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. నూతన భవనం మంజూరయ్యే వరకు ఉస్మాన్‌సాగర్‌లో తాత్కాలికంగా ఠాణా పనులు కొన సాగుతాయన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ జయరాములు, సిఐ సంజయ్, కౌన్సిలర్లు బాలాజీ, లచ్చిరాం నాయక్, మాజీ సర్పంచ్ సోమిరెడ్డి పాల్గొన్నారు.

భరోసా సభకు తరలిన బిఎస్‌పి నాయకులు



తెలంగాణ భరోసా సభకు తరలుతున్న బిఎస్‌పి నాయకులు

చౌటకూరు, మే 7, ప్రభాతవార్త: హైదరాబాద్ సరూర్‌నగర్‌లో బిఎస్‌పి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ భరోసా సభకు బహుజన ఆ పార్టీ మండల అధ్యక్షులు పల్లె కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు ఆదివారం తరలివెళ్లారు. భరోసా సభకు బిఎస్‌పి జాతీయ అధ్యక్షురాలు కుమారి మాయవతి, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు పల్లె కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. అం దోల్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ముప్పారం పిలుపుమేరకు మండలం నుంచి పెద్ద సంఖ్యలో సభకు తరలినట్లు వివరించారు. కార్యక్రమంలో బిఎస్‌పి మండల కోశాధికారి గౌని కరుణాకర్,, బైరు రాజు, శివశంకర్, అశోక్, రాము ఉన్నారు.

13 నుంచి దత్తాత్రేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు

విగ్రహ ప్రతిష్టాపన కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న అవిదూతగిరిమహారాజ్

ఝరాసంగం, మే 7, ప్రభాతవార్త: జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని రంజోల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీదత్తాత్రేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలను ఈ నెల 13వ తేదీనుంచి 15వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు బర్దీపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి 108 వైగార్య శిఖామణి అవదూత గిరి మహారాజ్ పేర్కొన్నారు. ఆదివారం బర్దీపూర్ ఆశ్రమంలో ఉత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించిన సందర్భంగా అవదూతగిరి మహారాజ్ మాట్లాడుతూ 13న ప్రారంభమయ్యే ఉత్సవాలు 15వ తారీఖు వరకు కొనసాగుతాయని, 15న ఉదయం 8 గంటలకు శ్రీ దత్తయజ్ఞం, 10 గంటలకు కలసంకష్ట హోమం, 11.30 గంటలకు స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన, శిఖర స్థాపన, నవగ్రహ స్థాపన, ప్రవచన కార్యక్రమాలు ఉంటాయన్నారు. కర్ణాటకలోని ఘణగాపూర్ శ్రీ దత్తాత్రేయ స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు విజయ్ భీమ్ భట్ట, చింతమణి భట్టాల ఆధ్వర్యంలో ఉత్సవాలు, పూజా కార్యక్రమలు కొనసాగుతాయన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సిద్దేశ్వర స్వామి, రంజోల్ రాజయోగి ఆశ్రమ పీఠాధిపతి రాచయ్యస్వామి, రంజోల్ గ్రామస్థులు పాల్గొన్నారు.

ఘనంగా మల్లన్న జాతర-పూజలు చేసిన ఎమ్మెల్యే

రామచంద్రాపురం, మే 7, ప్రభాతవార్త: తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూర్ తండాలో ఆదివారం నిర్వహించిన మల్లన్నస్వామి జాతర ఉత్సవాల్లో పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిని ఆలయ కమిటీ బాధ్యులు గజమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పటాన్‌చెరు మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, కో-ఆప్షన్‌సభ్యులు నరసింహా, తండావాసులు, బిఆర్ఎస్‌నాయకులు పాల్గొన్నారు.

మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యేను సత్కరిస్తున్న దృశ్యం

పూజలు అందుకుంటున్న ఏడుపాలయ దుర్గా భవాని మాత, దుర్గమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తులు

భక్తులతో సందడిగా మారిన ఏడుపాయల

పాపన్నపేట, మే 7, ప్రభాతవార్త: ఏడుపాయల వన దుర్గా భవాని మాత ఆలయం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. ఆదివారం సెలవు రోజు కావడంతో ఆయా ప్రాంతాలకు చెందిన భక్తులు కుటుంబ సభ్యులతో ఆలయానికి చేరుకోవడంతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. భక్తులు మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీరా పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించారు.అమ్మవారికి భోనాలు, ఒడిబియ్యం నింపడం, కుంకుమార్చన పూజా కార్యక్రమాలు అర్చకులు శంకరశర్మ, పార్థివశర్మ, రాము శర్మ, రాజశేఖర్‌శర్మ వేద మంత్రాలు వల్లిస్తూ నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయ పాలక మండలి అధికారులు, సిబ్బంది తగు చర్యలు తీసుకున్నారు. ఆలయ పరిసరాల్లో ఎస్ఐ విజయ్‌కుమార్ నేతృత్వంలో సిబ్బంది బందోబస్తును నిర్వహించారు.

కొనసాగుతున్న మల్లన్న జాతర ఉత్సవాలు

అల్లాదుర్గం, మే 7 ప్రభాతవార్త: మండల పరిధిలోని గడిపెద్దాపూర్‌లో మల్లన్న జాతర ఉత్సవాలు రెండు రోజులుగా ఘనంగా సాగుతున్నాయి. జాతర ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు బోనాల ఊరేగింపు, రెండవ రోజు బండ్ల ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. ఆదివారం జాతర ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావడంతో భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. స్థానిక ప్రజలే కాకుండా చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు జాతర ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఆలయంలో బోనాలు ఊరేగింపు, డప్పు చప్పుళ్లు, శివసత్తుల నృత్యాలతో ఈ ప్రాంతమంతా మారుమ్రోగింది. మల్లికార్జున స్వామి గోవిందా.. గోవిందా అంటూ ఈ ప్రాంత మంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. మల్లికార్జున స్వామికి నిత్యం వందలాది మంది భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఈ జాతర ఉత్సవాల్లో పాల్గొని తిలకిస్తున్నారు. ప్రతి ఏట జాతర ఉత్సవాలు ఎంతో వైభవంగా కొనసాగుతున్నాయి. గడిపెద్దపూర్‌లో రెండవ కొమురవెల్లిగా ప్రసిద్ధి చెందిన మల్లికార్జునస్వామి దేవాలయం 400 సంవత్సరాల క్రితం నుండి ఘనంగా పూజలు అందుకుంటూ పూరాతనమైంది కావడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు మహిమగల దేవునిగా భావిస్తూ నిత్యం పూజలు నిర్వహిస్తున్నారు. ప్రతిసంవత్సరం ఉత్సవాలు ఎంతో ఘనంగా జరుపుతున్నారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. మల్లికార్జున స్వామి వేడు కుంటే కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. ఆదివారం మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవంతో తదితర కార్యక్రమాలు నిర్వహించారు. గడిపెద్దాపూర్‌లో జాతర ఉత్సవాల్లో భాగంగా ప్రతి ఇంట్లో బంధువులు, కుటుంబ సభ్యులతో కిటకిటలాడుతున్నాయి. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలుజరగకుండా అల్లాదుర్గం పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు తీసుకుంటున్నారు.

బ్రహ్మోత్సవాల్లో రాజు పూజలు

సదాశివపేట, మే 7, ప్రభాతవార్త: మండలంలోని వెంకటాపూర్ గ్రామం లో శ్రీవెంకటాచల దివ్యక్షేత్రంలో నిత్యపూజలందుకుంటున్న శ్రీగోదా సమేత పద్మావతి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఆదివారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులిమామిడి రాజు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా రాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రాజుకు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయానికి రాజు విరాళం అందించినందుకు ఆలయ కమిటి బాధ్యులు రాజుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదం

న్యాల్‌కల్/జహీరాబాద్, మే 7, ప్రభాతవార్త: న్యాల్‌కల్ మండలంలోని డప్పూర్, రత్నాపూర్ గ్రామాల్లో ఆదివారం జరిగిన వివాహ వేడుకల్లో టిపిసిసి నేత వై నరోత్తం పాల్గొన్నారు. డప్పూర్ గ్రామానికి చెందిన ఏ ఎల్లారెడ్డి తనయుడి, రత్నాపూర్ గ్రామానికి చెందిన పండరి గౌడ్ తనయుడి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇదిలా ఉండగా ఝరాసంగం మండలం కప్పాడ్ గ్రామానికి చెందిన బి సవర్ణ పాటిల్ కుమారుడి వివాహం నల్లపల్లి చౌరస్తాలోని యస్‌యస్ పాటిల్ ఫంక్షన్ హాల్‌లో, మొగుడంపల్లి మండలం గొడిగార్‌పల్లి గ్రామంలో కోహీర్ మండలం బిలాల్‌పూర్ గ్రామానికి చెందిన కె మల్లేవం కుమారుడి పెళ్ళిలకు నరోత్తం హాజరై కొత్త పెళ్లిపిల్లలకు ఆశీర్వదించారు. ఆయా కార్యక్రమాల్లో మండల మాజీ ఎంపిటిసి ఫోరం మండల అధ్యక్షులు శాంత్ కుమార్‌పాటిల్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు పి నాగిశెట్టి, నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు రవి కుమార్, నందప్పపాటిల్, మహ్మద్ యుసూఫ్, జైరాజ్,రాజు నాయక్, మహ్మద్ షరఫ్, అశోక్, చెంగల్ జైపాల్, మల్లన్న, నబి పటేల్, అప్పారావు, శంకరప్ప, షాహిద్, శివ, జార్జ్, అహ్మద్, రాజ్‌కుమార్, ఈరన్న, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

మర్కుక్, మే 7 (ప్రభాతవార్త): మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన శ్రీగిరిపల్లి శ్రీనివాస్ మూత్రపిండాల సమస్యతో బాధపడుతూ మృతి చెందాడు.విషయం తెలుసుకున్న మండల బిఆర్ఎస్ పార్టీ బిసిసెల్ అధ్యక్షుడు, సేవారత్న అవార్డు గ్రహీత మ్యాకల కనకయ్యముదిరాజ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట చెక్కల నర్సింలు, శ్రీగిరిపల్లి మల్లేశ్, మహేష్, మల్లేశ్, నాగరాజు ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

హుస్నాబాద్, మే 7, ప్రభాతవార్త : మండలంలోని మీర్జాపూర్ గ్రామంలో పేద కుటుంబానికి చెందిన భదనపురం అనూష ఇటీవల ప్రమాదవశాత్తు గోడకూలి మీద పడడంతో మృతి చెందరని విషయం తెలుసుకున్న సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి ఆదివారం వారి కుటుంబ సభ్య లను పరామర్శించారు.మరణించిన అనూష కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని హామీ ఇచ్చి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మంజులక్క యువసేన సభ్యులు సతీష్, శ్రీనివాస్, తిరుపతి, రమేష్, రాకేష్, సంతోష్, సాయి, అనిల్, రాహుల్,సాయికృష్ణతో పాటు తదితరులు పాల్గొన్నారు.

చాట్లపల్లిలో ఘనంగా పెద్ద పండుగ

జగదేవ్‌పూర్, మే 7 (ప్రభాతవార్త): మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామంలో ఆదివారం గొల్లకురుమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా బీర్ల వారు వివిధ రకాల వేషధారణలో డోలు నృత్యాలతో గంగ తెప్పకు బయల్దేరగా ఈ సన్నివేశాన్ని ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి తిలకించారు. తదనంతరం లింగాలను బయటకు తీశారు. ఈ సందర్భంగా కురుమ పెద్దలు పలువురు మాట్లాడుతూ పెద్ద పండుగ అనేది గొల్లకురుమలకు గొప్పపండుగ అని, ఈ ఉత్సవాలు వారంరోజులు కొనసాగుతాయన్నారు.

గంగతెప్పకు ఊరేగింపుగా వెళ్తున్న గొల్లకురుమలు

విజేతలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

ముగిసిన క్రీడలు... విజేతలకు బహుమతుల ప్రదానం

కోహెడ, మే 7, ప్రభాతవార్త : మండల పరిధిలోని వరుకోలు గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలు అదివారం ఘనంగా ముగిశాయి. ఫైనల్ మా ్యచ్‌లో వరుకోలు, శనిగరం జట్లు తలపడగా శనిగరం జట్టు విజయం సాధించింది. రెండో స్థానంలో వరుకోలు జట్టు నిలిచింది. విజేతలకు కిమ్స్ విద్యా సంస్థల చైర్మన్, కళాశాల వైస్ చైర్మన్ సాకేత్ రామారావు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతికి సర్పంచ్ కొయ్యడ చంద్రకళ పర్శరాములుగౌడ్ రూ.10 వేలు, రెండో బహుమతికి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంధి శ్రీనివాస్‌రెడ్డి రూ.5 వేలు నగదు అందించగా డాక్టర్ పెర్యాల రవీందర్‌రావు, కళాశాల వైస్ చైర్మన్ సాకేత్ రామారావు చేతుల మీదుగా క్రీడాకారులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసానికి ఎంతో దోహదం చేస్తాయన్నారు. టోర్నమెంటులు గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తాయన్నారు. యువత క్రీడల్లో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొయ్యడ చంద్రకళ పర్శరాములుగౌడ్, బిఆర్ఎస్ నాయకులు సంధి శ్రీనివాస్‌రెడ్డి, ఎం.డి.రబ్బాని, రాజు, బత్తిని తిరుపతి, ముంజ స్వామి, మాణిక్యరెడ్డి, పిఆర్ఆర్ ఫౌ ండేషన్ సభ్యులు అవుల మల్లేష్ యాదవ్, సంకీర్త్‌రెడ్డి, క్రీడల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి సోషల్ మీడియా మండల కన్వీనర్‌గా శ్రీనివాస్

నియామకం పత్రం అందజేస్తున్న దృశ్యం

కోహెడ, మే 7, ప్రభాతవార్త : కోహెడ గ్రామానికి చెందిన గుగ్గిల్ల శ్రీనివాస్‌ను బిజెపి సోషల్ మీడియా మండల కన్వీనర్‌గా నియమిస్తూ నియామకం పత్రాన్ని హుస్నా బాద్ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ మారుపాక వివేక్, మండల పార్టీ అధ్యక్షులు ఖమ్మం వెంకటేశం చేతుల మీదుగా అదివారం అందజేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బండ జగన్ యాదవ్, జిల్లా కిసాన్ మోర్చా నాయకులు రామంచ రాంచంద్రారెడ్డి, పార్టీ శ్రేణులు పెండ్యాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

దళిత రైతులకు పట్టాపుస్తకాల పంపిణీ హర్షణీయం

రామచంద్రాపురం, మే 7, ప్రభాతవార్త: తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమల గ్రామంలో భూమి పట్టాల కోసం 40 సంవత్సరాలూ ఎదురు చూస్తున్న దళిత రైతులకు న్యాయం చేసిన ఘనత పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి దక్కుతుందని ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సభ్యులు మాసనూరి చంద్రశేఖర్ అన్నారు. వెలిమెల గ్రామానికి చెందిన దళిత రైతులకు ఎమ్మెల్యే పట్టాపాసుపుస్తకాలు పంపిణి చేయడం ఆనందంగా ఉందన్నారు. తమకు భూమి పట్టాలందించిన ఎమ్మెల్యేకు బాధిత రైతులతోపాటు చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి దళితుల అన్న వేళలా అండదండగా ఉంటారని భరోసా ఇచ్చారు.

అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకుపోతున్న మేదపల్లి

మేదపల్లి సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్

ఝరాసంగం, మే 7, ప్రభాతవార్త:

నాలుగేళ్ల పదవికాలంలో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని మేదపల్లి గ్రామ సర్పంచ్ పరమేశ్వర్‌పాటిల్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ సర్పంచ్‌గా ప్రజలు తనకు అవకాశం కల్పించాక గ్రామంలో ప్రధాన సమస్యగా ఉన్న నీటి ఎద్దడిని పంచాయతీ నిధులు రూ. 3 లక్షలు, సొంత నిధులు రూ. 3 లక్షలతో 7 బోర్లు తవ్వించి నీటి ఎద్దడిని తీర్చినట్లు, అపరిశుభ్రంగా ఉన్న రోడ్ల పక్కనే ఉన్న పెంటకుప్పలను తొలగించడం జరిగిందన్నారు. బురదమయంగాఉన్న రోడ్లపై 8 లక్షలతో గట్టి మొరం, కంకర చిప్స్‌తో సరిచేయడం జరిగిందన్నారు. 6లక్షల పంచాయతీ నిధులతో 100 వాట్స్ ఎల్‌ఈడి లైట్లు అమర్చడం జరిగిందన్నారు. 15లక్షల పంచాయతీ నిధులతో ట్రాక్టర్, ట్యాంకర్ ట్రాలీ కొనుగోలు చేశామని వివరించారు. ఎస్సి కాలనీలో 2లక్షల 50 వేల రూపాయలతో ఎహెచ్ ఆర్ ట్యాంక్ నుంచి పైప్‌లైన్ అమర్చి తాగునీటి సమస్యలను పరిష్కరించామన్నారు. 12 లక్షల ఉపాధి హామి నిధులతో వైకుంఠదామం, 2 లక్షల రూపాలయతో దంపింగ్ యార్డు, 50వేల క్రీడా ప్రాంగణం, 15 లక్షల ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులతో ఎస్సి, బిసి కాలనీల్లో సీసీ రోడ్లు, 15 లక్షల ఎస్‌డిఎఫ్ నిధులతో ఎస్సి, బిసి కాలనీల్లో సిసి రోడ్లు నిర్మించామన్నారు. అసంపూర్తిగాఉన్న ఎస్సి కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించుకున్నామన్నారు. 5లక్షల ఎంపి నిధులతో గ్రామంలోని మల్లన్న ఆలయ పరిసరాల్లో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేశామన్నారు. 5లక్షల రూపాయలతో ప్రధాన కూడళ్ల వద్ద కల్వర్టులు నిర్మించడం, 30 వేల రూపాయల ఉపాధి నిధులతో పశువుల తొట్టి, 6లక్షల పెండింగ్ విద్యుత్ బిల్లులను చెల్లించామన్నారు. గ్రామంలో ఆడపిల్లకు జన్మనిచ్చిన తల్లికి స్వంతంగా 1111 రూపాయలు, మిఠాయిలు అందిస్తున్నామన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో బండలు అమర్చడం, తలుపులు, కిటికీలు, మరుగుదొడ్లు, ప్రహరి గోడ నిర్మించామన్నారు. రోడ్లకు ఇరువైపుల వేల సంఖ్యలో మొక్కలు నాటించామన్నారు. ఝరాసంగం నుంచి దిగ్వాల్‌కు వెళ్లే ప్రధాన రహదారి, మిషన్ భగీరథ నీరు సరఫరా కాకుంటే ప్రత్యామ్నాయంగా మంచి నీటి సరఫరా అయ్యేలా చర్యలు తీసుకునేందుకు యత్నిస్తున్నామన్నారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి పంచాయితీ నుంచి 15లక్షల రూపాయల వరకు బిల్లులు రావాల్సి ఉందని పేర్కొన్నారు.

9న బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

పుల్కల్, మే 7, ప్రభాతవార్త: ఈ నెల 9వ తారీఖున మండల బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మాచర్ల విజయ్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అందోల్ శాసన సభ్యులు చంటి క్రాంతి కిరణ్, జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డిలు ముఖ్య అతిథిగా హాజరయ్యే ఆత్మీయ సమ్మేళనం ఉదయం 10 గంటలకు బస్వపూరన ఎఎస్ ఫంక్షనన హాల్‌లో ప్రారంభం అవుతుందన్నారు. కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని విజయ్‌కుమార్ సూచించారు.

మల్లికార్జున స్వామి ఆలయ వార్షికోత్సవం



నీలం మధును సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

అల్లాదుర్గం, మే 7 ప్రభాతవార్త: మండల పరిధిలోని గడిపెద్దాపూర్ గ్రామంలోని మల్లికార్జున స్వామి ఆలయ వార్షికోత్సవాల్లో బీఆర్ఎస్ నేత నీలం మధుముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయానికి రూ. 50 వేల విరాళం అందజేసి, పూజలు నిర్వహించారు. జాతర నిర్వాహకులు ఆయనకు స్వాగతం పలికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బచ్చు రమేష్, నాయకులు దిమ్మయ్యగారి సుధాకర్ గుప్త, ప్రసాద్, సత్యనారాయణగౌడ్, ఎర్రారం సర్పంచి ప్రవీణ్‌రెడ్డి, చెన్న కృష్ణాగౌడ్, సాయిలుగౌడ్, విఠల్ యాదవ్, బీరయ్య యాదవ్, బాలప్ప, సురేష్ ముదిరాజ్, వెంకటేశం, సందీప్, కృష్ణాగౌడ్, రాజుగౌడ్, మోహన్, యాదగిరి, సతీష్, స్థానియ నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి సన్మానం



విద్యార్థిని నితిన్యను సన్మానిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్

మెదక్ అర్బన్, మే 8 ప్రభాతవార్త: మెదక్ పట్టణానికి చెందిన నామ కృష్ణ, కీర్తి దంపతుల కుమార్తె నితిన్య ఇటీవల జరగిన ఆసియా దేశాల కరాటే ప్రపంచ కప్‌లో గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా ఆదివారం బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ విద్యార్థిని నితిన్యను శాలువాతో సత్కరించారు. భావిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. కరాటే డైరెక్టర్, మాస్టర్ నగేష్, మల్లూరి దినకర్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ ఎక్కలదేవి మధు, పట్టణ అధ్యక్షులు ప్రసాద్, సతీష్, సందీప్, రమాకాంత్, మహిపాల్ పాల్గొన్నారు.

8న తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం

-పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి మల్లేశంగౌడ్

కొల్చారం, మే 8 ప్రభాతవార్త: నర్సాపూర్ పట్టణంలో ఈ నెల 8వ తేదీన సోమవారం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి మల్లేశంగౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏకే. గంగాధర్, మెదక్ పార్ల మెంట్ అధ్యక్షులు ఇల్లెందు రాజేష్, ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కాసాని వీరేశం, కొల్చారం మండలం పార్టీ అధ్యక్షులు రామస్వామిగౌడ్, కౌడిపల్లి మండల అధ్యక్షులు సంజీవులు, సంతోష్ కుమార్ తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు.

ఆడబిడ్డ వివాహానికి పుస్తెలు, మెట్టెలు అందజేత

కొల్చారం, మే 8 ప్రభాతవార్త: ముగ్గురు పేదింటి ఆడబిడ్డల వివాహానికి బీజేపీ రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి ఆదివారం పుస్తె మెట్టెలు అందజేశారు. మండల పరిధలోని రాంపూర్ గ్రామానికి చెందిన కాశం నాగమణి, రాజు దంపతుల కుమార్తె హేమలత, వెంకటాపూర్ గ్రామానికి చెందిన కన్నెబోయిన లక్ష్మీ, యాదగిరి దంపతుల కుమార్తె శ్రీలత, కొంగోడ్ గ్రామానికి చెందిన చాకలి లోళ్ళు, శేఖులు కుమార్తె నవనీతల వివాహానికి బీజేపీ రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి పుస్తె మెట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్ ప్రభుత్వంలో గౌడ కులస్తులకు అన్యాయం

నీరా పాలసీని సొసైటీలకు అప్పగించాలి

నర్సాపూర్ బిజెపి అసెంబ్లి కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్

నర్సాపూర్, మే 7 ప్రభాతవార్త: కెసిఆర్ ప్రభుత్వ హయాంలో గౌడ క